తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 328 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం మార్చి 06, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



- నటనలు మాని...పార్టీకోసం నిజంగానే పనిచేయండి
- కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ హెచ్చరిక

## అంతర్గత విషయాలు బయట చర్చిస్తే ఖబడ్దార్

**హైదరాబాద్, 05(తెలుగు - వెలుగు):** పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్టు యాక్టింగ్ చేస్తున్నది ఎవరనేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్?కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతున్నాయి.తన దృష్టిలో పడాల్సిన అవసరం లేదంటూనే.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని నేతలకు సూచిస్తున్నారు. ఇవాళ ఉదయం పీసీసీ చీఫ్?మహేశ్ కుమార్ గౌడ్?తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. అనంతరం పార్ట అనుబంధ సంఘాల నాయకులతో మాట్లాడారు. తర్వాత ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూనే పలువురికి చురకలు అంటించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

- రెండు స్థానాలను కైవసం చేసుకున్న బిజెపి
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపు
- సత్తాచాటి కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన బిజెపి

**కరీంనగర్,05(తెలుగు - వెలుగు):** తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అనూహ్యంగా బిజెపి రెండు ఎమ్మెల్సీలు గెలచుకుని సవాల్ విసిరింది. ఇప్పటికే టీచర్ ఎమ్మెల్సీ గెల్చుకున్న బిజెపి, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని కూడా తన ఖాతాలో వేసుకుంది. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్,



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై ఎన్నికల అధికారులు వివరాలు 2లో

## తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

- బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం
- రేవంత్ ఒత్తిడితోనే సస్పెండ్ చేశారు
- బెదిరింపులకు భయపడేది లేదు : తీన్మార్‌మల్లన్న



**హైదరాబాద్,05(తెలుగు - వెలుగు):** ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని వివరాలు 2లో

## బీఆర్ఎస్ చేసిన మంచి పనులు కప్పిపుచ్చే ప్రయత్నం

- బీఆర్ఎస్‌పై కక్షను రైతులను మీద చూపించొద్దు
- కాంగ్రెస్ నాయకులు కళ్లున్న కబోదులు
- కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని : తన్నీరు హరీశ్‌రావు



**సిద్దిపేట,మార్చి 05(తెలుగు - వెలుగు):** బీఆర్ఎస్ చేసిన మంచిపనులను కాంగ్రెస్ పార్టీ కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తుందని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని కూడా చెరపేసే ప్రయత్నాలు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని దుయ్యబట్టారు. చిన్న కోడూరు మండలం, చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్ట్‌ను హరీష్ రావు బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజక వర్గంలో 50వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని, తన కోరిక మేరకు ఒక్క టీఎంసీ నీటిని వివరాలు 2లో

## తగ్గుతున్న రాత్రిపూట ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్:** రాబో యే రెండు రోజులు తెలంగాణలో రాత్రిపూట ఉషో ్ణగ్రతలు పడిపోనున్నట్లు వాతావరణశాఖ నిపు ణుడు టీ బాలాజీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలి పారు. దీంతో రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశ మనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలా బాద్, ఆసిఫా బాద్, మంచిర్యాల, నిర్మల, పెద్దపల్లి, నిర్మల్, నిజా మాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాలు కాస్త కూల్‌గా మారను న్నాయి. ఆ జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు పేర్కొన్నారు. రాత్రితో పాటు తెల్లవారుజామున కూడా టెంపరేచర్లు కూల్‌గా ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం వేళ యధావిధిగా ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. కొంత వరకు హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు.



హైదరాబాద్ నగర ప్రజలకు కూడా కొంత గుడ్‌న్యూస్ చెప్పారు. ఇవాళ్టి రాత్రి నుంచి హైదరాబాద్‌లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు తెలిపారు. అయితే నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో హీట్ ఉన్నా.. ఉదయం పూట మాత్రం టెంపరేచర్లు తగ్గనున్నట్లు వెల్లడించారు. ఇక నగర శివార వివరాలు 2లో

## టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

- చురుకుగా సహాయక చర్యలు
- కార్పోరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**నల్లగొండ,05(తెలుగు - వెలుగు):** నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని, బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం వివరాలు 2లో



## కేంద్రం ఆదుకుంటున్నా.. నిందలు వేస్తారా..?

- నవోదయ పాఠశాలలు తెస్తే పట్టించుకోరా
- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ధర్మపురి

**నిజామాబాద్:** కేంద్రం అన్ని విధాలు గా సహకరిస్తున్నా.. సిఎం రేవంత్ రెడ్డి అవన్నీ మరచి ..కేంద్రం ఇస్తోంది.. కానీ కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని నిజాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.. ఇటీవల ఓ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణకు మోడీ 7 జవహర్ నవో దయ విద్యాలయాలు ఇచ్చారు. నా పార్లమెంట్ వివరాలు 2లో

## 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

- నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చితే..
- నేడు అప్పులు చేసి జేబులు నింపుకుంటున్న సీఎం రేవంత్





## బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు

- ఎఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు
- సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క ఆగ్రహం

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## తగ్గుతున్న రాత్రిపూట ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు చెప్పారు. ఉత్తర భారతం నుంచి అకస్మాత్తుగా వీస్తున్న చలిగాలుల వల్ల ఈ మార్పు ఉంటుందన్నారు. ఉత్తర తెలంగాణ దిశగా ఆ శీతల గాలులు వీస్తున్నట్లు చెప్పారు. మార్చి 6, 7 తేదీల్లో.. ఉదయం ఉష్ణోగ్రతలు 10 నుంచి 12 డిగ్రీల మధ్య ఉండనున్నాయి. ఇక మధ్యాహ్నం మాత్రం 35 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ ఉండనున్నది. మార్చి 5, 7 తేదీల్లో హైదరాబాద్‌తో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు. ఉదయం పూట 14 నుంచి 15 డిగ్రీల టెంపరేచర్ ఉండనున్నది. ఇక మార్చి 9వ తేదీ తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు మండనున్నాయి.

## 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

- నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చితే..
- నేడు అప్పులు చేసి జేబులు నింపుకుంటున్న సీఎం రేవంత్



హైదరాబాద్,మార్చి 05(తెలుగు - వెలుగు): నాడు బీఆర్ఎస్ చేసిన అప్పులపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాలంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందిం చి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారా మసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్ధాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి.. కరెం టుకు కోతలు వేసి.. గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వ రాన్ని ఎండబెట్టి.. పాలమూరు రంగారెడ్డిని పడావుపెట్టి.. శ్రీశైల ం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండి పడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప.. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు.. నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

## రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

- ఎమ్మెల్యే వేముల వీరేశంకు న్యూడ్ వీడియో కాల్
- డబ్బులు ఇవ్వాలని డిమాండ్.. పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్,మార్చి 05(తెలుగు - వెలుగు):రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంను టార్గెట్ చేసి న్యూడ్ కాల్స్‌తో బెదిరింపులకు దిగారు. న్యూడ్ వీడియో కాల్‌ను రికార్డు చేసి ఆయన మొబైల్‌కు పంపించడమే కాకుండా.. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివరాల ప్రకారం.. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు నిన్న రాత్రి సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. ఆ కాల్ లిఫ్ట్ చేయగానే అవతలి అమ్మాయి నగ్నంగా కనిపించింది. మొబైల్ స్క్రీన్‌పై ఆ సీన్ చూడగానే వేముల వీరేశం ఫోన్ కట్ చేశాడు. కానీ అదంతా స్క్రీన్ రికార్డు చేసిన సైబర్ నేరగాళ్లు.. ఆ వీడియోను ఆయనకే పంపించారు. తమకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆ వీడియోను కుటుంబసభ్యులు, మిత్రులకు పంపించడమే కాకుండా సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కానీ ఆయన స్పందించక పోవడం తో ఆ వీడియోను కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు పంపించారు. ఆ వీడియో చూసిన వెంటనే సదరు నేతలు, కార్యకర్తలు వేముల వీరేశానికి ఫోన్ చేసి ఆరా తీశారు. దీంతో కంగుతిన్న ఎమ్మెల్యే.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. పోలీసుల సలహాలతో సైబర్ నేరగాళ్ల నంబర్‌ను బ్లాక్ చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

(మొదటి పేజీ తరువాయి)

అధికారిక ప్రకటన చేయనున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్ ఉత్కంఠకు బుధవారం తెరపడడంతో విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది.అయితే చివరగా బుధవారం సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్టం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. ఈ విజయంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. విజేతలకు కేంద్రమంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు అభినందనలు తెలిపారు.

## తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచ లన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని.. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపి ంచుకోలేని రేవంత్ .. తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. "నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు.. నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చకున్నా.. 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్వేచ్చ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా.. కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పోరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నారు" అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మల్లన్న ప్రెస్‌మీట్‌కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.

## టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లూకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళు నిండిన ప్రతి ఒక్కరు గ్లూకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. తొందరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు.కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమికి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ఆదుకుంటున్నా..నిందలు వేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ లో ఒకటి చొప్పున రెండు వచ్చాయి. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా మాట్లాడాను. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఎక్కువగా చేరుతారు కాబట్టి జిల్లా కేంద్రంలో పెట్టాలని నిర్ణయించాం. నిజామాబాద్ లో స్టార్ట్ అయింది.. ఆల్రెడీ కొనసాగుతోంది. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ లో పెట్టాలని ప్రెజర్ పెడితే నేను ఆయన్ను ఒప్పించుకున్నా. అన్నీ ఒకే అనుకున్నాక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ల్యాండ్ ఇచ్చారు. ఆ ల్యాండ్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరవనట్టేనా. వీళ్లకు పని చేయడం చేతకాదు. చేస్తున్న వారిని చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. సుదర్శన్ లెటర్ హెడ్ కూడా కొట్టించుకోవడం లేదు. మంత్రి పదవి ఇచ్చాకే లెటర్ హెడ్ సిద్ధం చేసుకుంటాడట. ఆయనకు మతిస్థిమితం లేకుండా పోయిందని అనినారు. పనికిమాలిన రాజకీయాలతో మంచి ఇనిస్టిట్యూట్ లు రాకుండా పోతున్నాయి. గల్లీ లీడర్ లాగా మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇంకా బుద్ధిలేకుండా మంత్రి పదవి కావాలని కోరుతున్నారు. నయా పైసా పని చేయడని కేవలం మైనార్టీ ఓట్లతో గెలుస్తున్నాడని ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.మంత్రి శ్రీధర్ బాబు మేము పరిశీలిస్తున్నామన్నాడు.. ఇదేనా పరిశీలించడం అని బీజేపీ ఎంపీ ప్రశ్నించారు. 'మీకు నేను స్కూల్ తెస్తుంటే ఇలా బురదజల్లుతారా?. సుదర్శన్ రెడ్డి మెదడు మోకాలుకు జారింది.. ఇప్పుడు అరి కాళ్లకు జారుతుంది. చటాకు మెదడు ఉన్న ఎవడైనా మోడీతో మంచిగా ఉంటాడు. ట్రంప్ లాంటి వ్యక్తే మోడీతో మంచిగున్నాడు. కుర్చీలో దగ్గరుండి కూర్చోపెడుతున్నాడు. రేవంత్ ఒక లెక్కనా. రేవంత్ వస్తానంటే బీజేపీలోకి ఆహ్వానిస్తాం. దానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. రాహుల్ గ్రహాంతరవాసి. సీఎం పదవి తొలగిస్తే రేవంత్ చూస్తూ ఊరుకుంటాడా? నిజంగా అదే జరిగితే వ్యక్తిగతంగా బీజేపీలోకి ఆహ్వానిస్తా. ఆయన్ను తీసుకుంటారా? లేదా అనేది మాత్రం నా చేతిలో లేదు. కిషన్ రెడ్డిని తిట్టాడు కాబట్టి ఆయన తీసుకుంటారా లేదా అనేది చూడాలి. బీజేపీ నేతలు సీఎం చెవిలో ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని ఎలా అంటారు. కాంగ్రెస్ నేతలు, రేవంత్ కూడా నాకు మిత్రుడే. ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడతాడేమో.. అందుకే మోడీని మంచోడని పొగుడుతున్నట్టున్నాడు. అలా పెట్టుకుంటామంటే కచ్చితంగా అనుమతిస్తాం. పసుపు బోర్డు గురించి విమర్శలు చేస్తున్న కవితపై స్పందించమని మా జిల్లా నేతలకు చెబుతా. అలాంటి ఔట్ డేటెడ్ లీడర్ల గురించి మనం మాట్లాడుకోవడం ఎందుకని ఎంపీ ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు.

## అగ్రకులాల నాయకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకోరా..?

- కాంగ్రెస్ పార్టీపై సీనియర్ నేత మధుయాష్కీ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,మార్చి 05(తెలుగు - వెలుగు): కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరు అని మధుయాష్కీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడని ఆయన పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా నన్ను పిలవలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఇటీవలే సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే పార్టీ నుంచి ఎమ్మెల్సీ మల్లన్నను సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. పలు సభల్లో రెడ్లను తీన్మార్ మల్లన్న బహిరంగంగా విమర్శించిన నేపథ్యంలోనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ సంఘం తెలిపింది.

## బీఆర్ఎస్ చేసిన మంచి పనులు కప్పిపుచ్చే ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారన్నారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచి పెట్టాలని చూస్తోందని, ఎస్ఆర్ఎస్పీ నీరు తగ్గినా కూడా కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామని హరీష్ రావు చెప్పారు. మేడిగడ్డలోని ఒక్క బ్లాక్‌లోని ఒక పిల్లర్ మాత్రమే కుంగితే బీఆర్ఎస్ పై బురద జల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ రైతులకు అన్యాయం చేయవద్దని కోరారు. కల్లులేని కబోదుల్లగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని అని.. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరవాలని హరీష్ రావు సూచించారు.కాగా ప్రభుత్వ భూముల అమ్మకానికి కాంగ్రెస్ సర్కార్ పన్నాగం వేసిందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. భూములు అమ్మే ప్రసక్తే లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు భూమిని కూడా అమ్మబోమని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి.. ఇప్పుడు రూ. వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి గత నెల 28న టెండర్లు పిలవడం సర్కారు దిగజారుడు తనానికి పరాకాష్ఠ అన్నారు. తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అయిందని టెండర్ నోట్‌లో ప్రస్తావించారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రంగనాయక సాగర్‌లోకి నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు

- ఎఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు
- సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క ఆగ్రహం



హైదరాబాద్,మార్చి 05(తెలుగు - వెలుగు): ఎఐసీసీ అధినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం ఆడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్ధించడం లేదని చెప్పారు. ఎందుకో వారినే అడిగి తెలుసుకోవాలని జానారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడగలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని హనుమంతురావు అన్నారు.



## శ్రీ సంకష్ట హర గణపతి సహిత విజయ దుర్గా ధ్వజ స్తంబ ప్రతిష్టాపన మహొత్సవ కార్యక్రమం...

### - పూజల్లో పాల్గొన కాంగ్రెస్ సీనియర్ నేత గొట్టేముక్కల వెంకటేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజక వర్గం బాలానగర్ డివిజన్ చెరబండ రాజు కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం శ్రీ సంకష్ట హర గణపతి సహిత విజయ దుర్గా ధ్వజ స్తంబ ప్రతిష్టాపన మహొత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మేకల మల్లిబాబు యాదవ్





**తెలుగు వెలుగు,కామేపల్లి :** అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ 52వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని భారీ కేక్ ను కట్ చేసి సింహాద్రి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, కనకమేడల సత్యనారాయణ,బండారు ప్రభాకర్,పుచ్చకాయల కృష్ణ, చేతుల నాగేశ్వరరావు,బమ్మిడి శ్రీను,తెల్లబోయిన రమణ, మొరిమేకల కోటయ్య,వాకదాని కోటేశ్వరరావు,పొదిల సతీష్, మెడిదలమల్లేష్,కనక బండి విజయలక్ష్మి,హనుమకొండ రమేష్,లాయర్ శ్రీను,తోడేటి లింగరాజు,అడపా పుల్లారావు,బి ఎన్.దేవరాజు,తాళ్లూరు చలపతి, ఎస్.కె రంజాన్,పసలపూడి రమేష్,కన్నెబోయిన రవి,బానోత్ సుధాకర్,చిత్తారు విశ్వనాథం, తుప్పాతి రవి,వేముల శ్రీను,గోసు రవి,రామాచారి,మంద సంజీవరావు,సుందరయ్య తదితరులు పాల్గొని సింహాద్రి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## 33 కెవి ఇంటర్ లింక్ లైన్ ప్రారంభించిన యస్ఇ శ్రీనివాసచారి

### - ముచ్చర్ల సబ్ స్టేషన్ నుండి కామేపల్లి సబ్ స్టేషన్‌కు మధ్య 33 కెవి ఇంటర్ లింక్ లైన్ ప్రారంభం: జిల్లా విద్యుత్ శాఖ యస్ఇ శ్రీనివాస చారి

**తెలుగు వెలుగు,కామేపల్లి :** కామేపల్లి మండలం ముచ్చర్ల సబ్ స్టేషన్ నుండి కామేపల్లి సబ్ స్టేషన్ కు మధ్య 33 కెవి.ఇంటర్ లింకు లైన్ ను బుధవారం ప్రారంభించినట్లు విద్యుత్ శాఖ యస్ ఇ ఇ.శ్రీనివాస చారి తెలిపారు.ఈ లైన్ తో ముచ్చర్ల సబ్ స్టేషన్ కు,కామేపల్లి సబ్ స్టేషన్ కు ఆల్టర్నేట్ విద్యుత్ సప్లై సరఫరా అవుతుందని అన్నారు. ఎలాంటి అవంతరాలు వచ్చినా ఈ లైన్ తో ఒక సబ్ స్టేషన్ నుంచి మరొక సబ్ స్టేషన్ కు పవర్ తీసుకునే వెసులుబాటు కలుపుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డీఇలు ఎన్. రామారావు, హీరాలాల్,ఏడీఈలు వైవి.ఆనంద్ కుమార్,ఏ.కళ్యాణ్ చక్రవర్తి,ఎన్. శ్రీనివాసులు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి

- ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి
- పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- పంచాయతీ కార్యదర్శి ఎండి.ఫజల్ విధి నిర్వహణ అభినందనీయం
- రుక్కితండా గ్రామపంచాయతీ కార్యాలయం ఆకస్మిక సందర్శనలో ఖమ్మం డి ఎల్ పి ఓ డి.రాంబాబు





**తెలుగు వెలుగు,కామేపల్లి :** ప్రజలందరి సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని ఖమ్మం డి ఎల్ పి ఓ డి.రాంబాబు అన్నారు. బుధవారం కామేపల్లి మండలం, రుక్కితండా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా రికార్డులు,రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో గల నర్సరీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఇంటి పన్నును సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి చేయూత నివ్వాలన్నారు.పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేసవిలో త్రాగునీటి సమస్య గ్రామాలలో తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.రుక్కి తండా పంచాయతీ కార్యదర్శి ఎండి.ఫజల్ విధి నిర్వహణ పట్ల అభినందించి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎంపీడీవో జి.రవీందర్,ఎంపీఓ పి. ప్రభాకర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి యం డి.ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

## 14న పిఠాపురంలో జరుగు జనసేన ఆవిర్భావ వేడుకులను విజయవంతం చేయండి: తెలంగాణ జనసేన రాష్ట్ర నాయకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మార్చి 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం నుండి జిల్లాల నాయకులు, నియోజకవర్గం నేతలు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర జనసేన అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్ కోరారు. దీనిలో భాగంగా మంగళవారం సాయంత్రం కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి లోని వైష్ణవి గ్రాండ్ హొటల్ లో నిర్వహించిన సమావేశంలో శంకర్ గౌడ్ పాల్గొని పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. 14వ తేదీన జనసేన నేతలు భారీ ఎత్తున తరలివచ్చి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ హొదాలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న పార్టీ ఆవిర్భావ సభ ఇది అని చిత్రాడ సభ వేదికగా పార్టీకి సంబంధించిన పలు అంశాలను అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడిస్తారని ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని బలోపేతం చేసేందుకు పవన్ కళ్యాణ్ సూచనలు చేయనున్నారని వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు సైతం సిద్ధంగా ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారం రాజలింగం , ప్రచార కమిటీ కన్వీనర్ సాగర్, రాంతాలూరి , వీర మహిళ అధ్యక్షురాలు కావ్య మండపాక, శిరీష మరియు వివిధ జిల్లాల కోఆర్డినేటర్స్ , గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి సంఘాల సభ్యులు తయారు చేసే వస్తువులకు మంచి స్పందన:ఏజీఎం ఎం ధర్మేంద్ర



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** ఆన్లైన్ ద్వారా స్వయం సహాయక సంఘాలు,డ్వాక్రా సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులను ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసే సదుపాయాన్ని కల్పించినట్లు జిల్లా మండలాలు గ్రామీణాభివృద్ధి సంస్థ శ్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం ధర్మేంద్ర తెలిపారు.బుధవారం స్థానిక స్థానిక విలేకరులతో ధర్మేంద్ర మాట్లాడుతూ ఓ ఎన్ డి సి ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిపాజిట్ కామర్స్ విధానం ద్వారా ఆన్లైన్ సేల్స్ పై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు.మహిళా శక్తి సంఘాల సభ్యులు తయారు చేస్తున్న వస్తువులకు మార్కెట్లో మంచి స్పందన వస్తుందన్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 73 వేల 250 మంది డ్వాక్రా గ్రూప్ సభ్యులు ఉన్నారని వీరికి 2024-25 గాను 4.35 కోట్ల రూపాయలు రుణాలు ఇచ్చినట్లు ఏజీఎం వివరించారు జిల్లాలో 23,557 మందికి గాను 135 కోట్లు రుణాలు కాకినాడ జిల్లా లో 1774 మంది సభ్యులకు గాను 125 కోట్లు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 31,949 మంది డ్వాక్రా గ్రూపు సభ్యులకు గాను 175 కోట్ల రూపాయలు రుణాలు అందజేసినట్టు ఆయన తెలిపారు.వ్యవసాయ, వ్యవసాయ పనిముట్లకు. పాలు, పాలు పదార్థాలకు సంబంధించి రుణాల మంజూరులో ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. బట్టల వ్యాపారం. తినుబండారాల తయారీ. కిరాణ.పూతరేకులతయారీ,కొబ్బరి ఉత్పత్తులు తయారీదారులకు రుణాలు ఇస్తున్నామన్నారు.జీవనోపాధి రుణాలు కూడా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. 18 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న మహిళలను డ్వాక్రా గ్రూప్ సభ్యులుగా అర్హులని, ఒక్కొక్క గ్రూపుకు లక్ష రూపాయలు రుణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా గ్రూపులోని లేని సభ్యులను చేర్పించి వారికి ప్రోత్సాహక రుణాలు అందజేయన్నట్లు చెప్పారు. సకాలంలో సక్రమంగా చెల్లించే గ్రూపులకు రుణాలు పెంపుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఈ సమావేశంలో మేనేజర్ రాజు,ఏపీఎం వీరమల్ల రాజా బాబు తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మికతనికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ,ది ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలలో 34వేల 614 బండి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, లను ఏర్పాటు చేయడం, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో తాగునీటి వసతి కల్పించడంతోపాటు వైద్య ఆరోగ్య సిబ్బంది, అత్యవసర మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరాం, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## కూకట్పల్లి రామాలయం రోడ్‌లో కలుషితమైన నీరు...

- త్రాగునీటిలోకి కలుషితనీరు కలిసి ప్రవహిస్తున్న పట్టించుకోని అధికారులు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని రామాలయం రోడ్లు లో వారం రోజులుగా డ్రైనేజీ పగిలిపోయి అందులోని మురికి నీరు లీకేజీగా మారి మంచినీటి పైపులు పగిలి పోయిన చోట మురికినీళ్లు కలిసిపోవడం జరిగింది. దీంతో కలుషితమైన నీరు పైపులైన్ ద్వారా ప్రసారం కావడంతో స్థానికులు ఈ సమస్యపై ఎన్నోసార్లు వాటర్ బోర్డ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో స్థానికులు బుధవారం వాటర్ బోర్డు డీజీఎం నాగ ప్రియకి ఫోన్ ద్వారా సమస్యను వివరించడంతో దీనికి సంబంధించిన మేనేజర్ సతీష్ ని సమస్య ఉన్న ప్రాంతానికి జలమండలి అధికారులు పంపించారు. స్థానికంగా నెలకొన్న సమస్యనుసతీష్ కి వివరించడంతో సతీష్ పై అధికారులతో మాట్లాడి దీనికి సంబంధించిన ఎస్టిమేషన్ వేసి శివాలయం నుంచి రామాలయం వరకు లీకేజ్ ప్రాబ్లం ను క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నబిజెపి రాష్ట్రఓబిసి లీగల్ సెల్ కన్వీనర్ చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ దగ్గరుండి సమస్యను అధికారులకు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శంకర్ రెడ్డి, సంతోష్ గుప్త, విశాల్ సాగర్, సంతోష్ గౌడ్, ఆనంద్, శేఖర్ రావు, రామాలయం రోడ్ లోని ప్రజలు పాల్గొని ఈ సమస్య ను నుంచి త్వరగా పరిష్కరించి మురుగునీరు రాకుండా చూడాలని అధికారులను కోరారు.

## నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, లింక్ రోడ్డుల అభివృద్ధిపై సిటీ ప్లానర్ తో చర్చించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో చీఫ్ సిటీ ప్లానర్( సీసీపీ) శ్రీనివాస్ ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు లింక్ రోడ్డుల అభివృద్ధి పై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్లకు ,రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక ప్రాసెస్ త్వరితగతిన జరిగేలా చూడాలని తెలియజేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని,స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు.శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జేఎన్టీయూ నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ , ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని చెప్పారు.అలాగే అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు, హెచ్ఎంటి స్వర్ణపురి నుండి పి జె ఆర్ ఎనక్లేవ్ వరకు లింక్ రోడ్డు, నల్లగండ్ల నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డును పునరుద్ధరించాలన్నారు.మియాపూర్ ప్రధాన రహదారి నుండి కల్వరి టెంపుల్ మీదుగా విజ్ఞాన్ స్కూల్ వరకు కలిపే ఫ్లై ఓవర్ లింక్ రోడ్డు పనులు, ముంబాయి జాతీయ రహదారి మై హొమ్ జ్యూవెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్ మరియు లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అలాగే హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హొమ్స్ లింక్ రోడ్డు పైన పేర్కొన్న లింక్ రోడ్లు, రోడ్డు విస్తరణ పనుల పురోగతి పై,అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల త్వరగా పూర్తయ్యేలా చూడలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి చైర్మన్ అరికెపూడి గాంధీ తీసుకువెళ్లారు. దీనికి సీసీపీ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించడం జరిగినది అని, వెంటనే పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.అదేవిధంగా సకాలంలో రోడ్లు, లింక్ రోడ్లు,అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చూస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని,ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని సీసీపీ శ్రీనివాస్ తెలియచేసారు.

# 31 వరకు 25 శాతం రాయితీతో అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మున్సిపాలిటీలలో 100% పన్నులు వసూలు చేయాలి. మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్ లతో ప్రతిరోజు రివ్యూ చేయాలి. ప్రాపర్టీ టాక్స్ వాటర్ బిల్స్ 100% వసూలు కావాలి. పనిచేయని సిబ్బంది పై చర్యలు. హెచ్ఎండిఏ పరిధి చెరువులు కుంటలు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలి. హెచ్ఎండిఏ , మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్ష. అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ లభిస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హెచ్ఎండిఏ పరిధి, జిల్లా లోని మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణలో అనుమానాలు ఇబ్బందులు ఎదురైతే సంబంధిత మున్సిపల్ కార్యాలయాల్లోని హెల్ప్ డెస్కులో సంప్రదించాలని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. గత సెప్టెంబర్ 20 24 లో ప్రభుత్వం జారితే చేసిన మార్గదర్శకాలు ప్రకారం కొన్నిదరఖాస్తులు క్రమబద్ధీకరణ జరిగినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు . ఎల్ఆర్ఎస్ ప్లాస్ట్ రిజిస్ట్రేషన్ సమయంలో కుసుమ చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చున్నారు. ఎల్లారాస్ దరఖాస్తు ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు కనుబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములు 25% మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నీ నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు స్వీకరించి ఎల్ఆర్ఎస్ కోసం మునిసిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈనెల 31 వరకు ప్రభుత్వ అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలి అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు ప్రాపర్టీ టాక్స్ వసూలు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా లో ని 12 మున్సిపాలిటీల అధికారులు బిల్లు కలెక్టర్లతో ప్రతిరోజు రివ్యూ నిర్వహించాలన్నారు. ప్రాపర్టీ టాక్స్ వాటర్ బిల్స్ 100% వసూలు చేయాలన్నారు బిల్ కలెక్టర్ లు రోజువారి టార్గెట్ పూర్తి చేయాలన్నారు. టార్గెట్ పూర్తి చేయని మున్సిపల్ సిబ్బందికి మేమోలు తప్పవని హెచ్చరించారు. పన్నుల వసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన 4 మున్సిపాలిటీలలో జిపి ల నుండి అసెస్మెంట్ కు సంబంధించిన రికార్డులన్నీ స్వాధీనం చేసుకోవాలన్నారు . హెచ్ఎండిఏ పరిధి చెరువులు, కుంటల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియకు సంబంధించి ప్రైమరీ, తుది జాబితాను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ట్రైనీ కలెక్టర్ మనోజ్ ,నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు,టౌన్ ప్లానింగ్ అధికారులు యూ, సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారులు , తహసీల్దార్లు , మునిసిపల్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన రియల్ ఎస్టేట్లో వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

● ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి శ్రీనివాస్ మాదిగ






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 5 తెలుగు వెలుగు:**వికారాబాద్ మండలంలోని పిరంపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ భూమిలోకి కలుపుకున్న రియల్ ఎస్టేట్ దళారులు, పిరంపల్లి గ్రామంలో ప్రభుత్వం కబ్జా చేసిన భూమిపైనే వికారాబాద్ జిల్లా కలెక్టర్ కి బుధవారం ఫిర్యాదు చేయడం జరిగింది, గ్రామంలో ఆర్ఎంబి రోడ్డు పక్కన ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని రాఘవేందర్ రెడ్డి, సంతోష్ పట్ట భూముల్లోకి కలుపుకున్నరు. సిద్ధులూర్ గ్రామానికి చెందిన సోలి రాఘవేందర్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి , గడ్డల సంతోష్ తండ్రి పరమేష్ వీరిద్దరూ కలిసి పిరంపల్లి ప్రభుత్వ భూమి కబ్జా చేసి తన పట్ట భూమిలోనికి కలుపుకోవడం జరిగింది దీనిపై స్పందించిన గ్రామస్తులు కలెక్టర్కు ఫిర్యాదు చేసి ప్రభుత్వ భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వర్షాకాలంలో వాటర్ వచ్చే కాలువను కబ్జా చేయడం జరిగింది, రాత్రికి రాత్రి రిక్వెస్ట్ చేయడం జరిగింది ఇంత గతంలో ఆ కాలువలో వర్షం పడితే గ్రామస్తులు కొట్టుకొని పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి గ్రామస్తులు చెప్పడం జరుగుతుంది , ఈ విషయమై వికారా బాద్ ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయగా ఆర్ ఐ ని పంపించి సర్వే చేయించగా ఆక్రమణకు గురైనట్లు తేల్చడం జరిగిందని అధికారులు తెలుపడం జరిగింది. ఇట్టి భూమిని ఆక్రమించుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని మరోసారి ఇటువంటి సంఘటనలకు పాల్పడకుండా ఇది ఒక గుణపాఠం లాగా ఉండేవిధంగా ప్రభుత్వ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి. పాల్గొన్న కె. రవీందర్, ఏ రాజేందర్ రెడ్డి, బి, భాస్కర్ రెడ్డి, సునీల్ కుమార్, పి, మధు, తదిరులు పాల్గొన్నారు.

# 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మోడల్ స్కూల్‌లలో విద్యార్థుల ప్రవేశాలను ప్రోత్సహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించుకోవాలి

● తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్ పాల్స్ , విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కలెక్టరేట్ మినీసమావేశ మందిరంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులు , ఇంజినీరింగ్ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు . మోడల్ స్కూల్లో విద్యార్థుల ప్రవేశాలను గరిష్ట స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి.విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులు, భవిష్యత్ ప్రణాళికలు, మోడల్ స్కూల్స్ అభివృద్ధి, నిర్మాణ పనులు, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తీసుకోవలసిన చర్యలు వంటి అంశాలపై చర్చించారు . ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలపై ఆన్ లైన్ లోప్రవేశాలకు దరఖాస్తు చేసుకొనేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు . ప్రతి మోడల్ స్కూల్ లో విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా పూర్తి స్థాయిలో ప్రవేశాలు వుండాలని అన్నారు . కార్పొరేట్ పాఠశాలలకు ధీటుకా తెలంగాణా మోడల్ స్కూల్స్ లలో విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు – హాస్టల్, భోజన వసతులు, తరగతి గదుల మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు . ప్రతి పాఠశాలలో ప్రవేశాల గరిష్ట లక్ష్యాలను నిర్దేశించి, అవి సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించించారు . పాఠశాలల అభివృద్ధికి ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (PM SHRI) నిధులను ఉపయోగించి పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల కోసం ఖర్చు చేయాల్సిన ఆవశ్యకతను జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు . సమగ్ర శిక్ష పథకం కింద అందుతున్న నిధులు, వాటి వినియోగం, పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులు , పాఠశాల వారీగా సివిల్ వర్క్స్ పురోగతిని పరిశీలించి, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ని ఆదేశించారు . మోడల్ స్కూల్ విద్యా ప్రమాణాలను పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, TSWIDC ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టెస్ట్ పేపర్ పంపిణీ

● మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మహేందర్ రెడ్డి విద్యార్థులు ఉన్నత శిఖరానికి ఎదగాలి



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చి : 05 బంట్వారం:** బంట్వరం మండలకేంద్రంలోని కేజీబీవీ, పాఠశాలయందు, గురువారం రోజు మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మహేందర్ రెడ్డి సందర్శించారు ముందుగా, పాఠశాల పలు అంశాలపై చర్చించారు , మూత్రశాలలు మరియు వంట గదిని తనిఖీలు చేసి, అనంతరం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మీటీరియల్ పంపిణి చేశారు ,ఆయన మాట్లాడుతూ, మనం పెట్టుకున్న లక్ష్యంను గోల్ చేరుకోవాలి అంటే మన దగ్గర కొన్ని లక్షణాలు వుండాలి.చిన్న వారి నుంచి పెద్దవాళ్ల వరకూ వుండ వలసినది గోల్,ముందు గా మనం గోల్, ప్రతి ఒక్కరికీ గొప్పగా బ్రతకాలి అని వుంటది మరి అలా బ్రతకాలి అంటే మనం ఏదో ఒకటి సాధించి వుండాలి మరి మనం అలా సాధించాలి అంటే మనకి అంటూ ఒక గోల్, వుండాలి.మన సమాజంలో చాలా మంది వివిధ రకాల పనులు చేస్తా వుంటారు అందులో కొందరిని మి గోల్ ఏంటి అని అడిగితే 100మందిలో ఒక ఐదుగురు మాత్రమే సరియైన సమాధానం ఇస్తారు. మిగతా వాళ్లు గోల్ హ అంటే ఎమిటి.అని తిరిగి మనకే ప్రశ్న వెస్తారు. మనం ఒకటి గమనిస్తే తొంబైఐదు మంది తమ సమయాన్ని ఏదో ఒక సంస్థకి అమ్ముకుంటున్నారు ఏందుకు అంటే వీరికి గోల్ లేదు కాబట్టి. మరి ఇక్కడ సంస్థలను ఎవరు నడుపుతున్నారు అంటే మిగిలిన ఆ ఐదుగురు ఏందుకు అంటే వీరికి గోల్ గోల్ వుంది కాబట్టి.ఒకటి ఆలోచించాలి మనం గోల్ వున్న వాళ్ళమ లేని వాళ్ళమా అని.మనకి గోల్ వుండటం వలన ఏ సమయం లో ఏమి చేయాలి అని మనకి ఒక స్పష్టత వుంటుంది.మనం ఎక్కడికి పోవాలో తెలిస్తే మనం ఎలా ఐనా వెళతాం కానీ అసలు మనకి ఎక్కడికి పోవాలో తెలియకపోతే మనం వెళ్ళడం వీలుకాదు.ఇలాంటి సమాజంలో మనం కూడా వున్నాం మరి మనం హా ఐదుగురు లో వుండాలి అంటే మనకి అంటూ ఒక గోల్ వుండాలి, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం ,మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు, యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండి మహేష్, ఆలంపల్లి లక్ష్మప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముజీబ్ పాష, కేజీబీవీ ప్రిన్సిపల్, విద్యార్థులు తదితరులున్నారు

# చిరస్మరణీయుడు రాయల సుభాష్ చంద్రబోస్

● 9న,ఖమ్మంలో రాయల సుభాష్

● చంద్రభోస్(రవన్న) వర్ధంతి సభను జయప్రదం చేయాలని పిలుపు

● ఆవుల అశోక్,ఎన్ వి.రాకేష్,టి.ఝాన్సీ



**తెలుగు వెలుగు,కామేపల్లి:** చిరస్మరణీయుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నేత ఆవుల అశోక్,ఖమ్మం డివిజన్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి టి.ఝాన్సీ,డివిజన్ కార్యవర్గ సభ్యులు ఎన్ వి.రాకేష్ అన్నారు.బుధవారం కామేపల్లి మండలం, కొత్తలింగాలలో ఈనెల 9న ఖమ్మంలో ఏర్పాటు చేసిన రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలిచిన సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.వర్ధంతి వేడుకలలో రాష్ట్ర నలుమూలల నుండి భారీ సంఖ్యలో పార్టీ నేతలు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నేతలు చల్లా రాజు,పగిడిపల్లి సర్వయ్య,వీరయ్య,కంకటి రమేష్,కోటయ్య,సురేష్,లక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్య పరిష్కరించండి: మారుపేర్ల బాధితులు

- సి, ఎండితో జరిగే మీటింగ్‌లో మా సమస్య పరిష్కారం చేయండి



**గోదావరిఖని: మార్చి 05:** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7,8 తేది లలో హైదరాబాద్ లో జరిగే సి అండ్ ఎండి స్థాయి సమావేశంలో మా సమస్య ను పరిష్కరించాలని కోరుతూ మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల డిపెండెంట్ లు బుధవారం గోదావరిఖని లో గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, మీ సమస్య పరిష్కారం కోసం ఎల్లుండి జరిగే సి , ఎండి లెవెల్ మీటింగ్ లో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన: సిపి



**రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని లోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగుండంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రామగుండం సిపి ఎం. శ్రీనివాస్ పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.సిపి తో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్య రాణి, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపిఎస్

**గద్వాల:** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా పరీక్షా కేంద్రాలుగా ఉన్న జిల్లా కేంద్రం లోని జ్ఞాన ప్రభ, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల లను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ సందర్శించారు.అందులో భాగంగానే ఆయా కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు , విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరీక్షా కేంద్రాల నిర్వాహకులు ఎస్పి కి వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి భద్రత ఏర్పాట్లు, పరీక్షా అనంతరం ఎస్కార్ట్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పి తెలిపారు.ఈ సందర్భన లో డి .ఎస్పి వై మోగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు,గద్వాల్ సిఐ టి.శ్రీను, గద్వాల్ టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# కంటి అద్దాల పంపిణీ

**తొండూరు 05(తెలుగు - వెలుగు):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కంటి చూపు తక్కువగా ఉన్న పిల్లలకి జిల్లా అంధత్వ నివారణా కార్యక్రమంలో భాగంగా స్థానిక తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటి చూపు తో బాధపడుతున్న 20 మంది విద్యార్థులకు కంటి వైద్యాధికారి జి. వి. లక్ష్మీదేవి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు కె. వి. సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరమణ, ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో మృత్యుంజయ హోమం

**ప్రొద్దుటూరు మార్చి 05(తెలుగు - వెలుగు):** స్థానిక అగస్త్యేశ్వర ఆలయంలో శనివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మృత్యుంజయ హోమము నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘు రామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి ఉన్న భక్తులు ఈ హోమం చేయించుకొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని సూచించారు. హోమంలో పాల్గొనే వారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని వివరించారు.

# దాతృత్వం, ఉపవాసం, ప్రార్థనతో కూడిన మార్గాన్ని చూపించేదే యేసు ప్రేమ



**ప్రొద్దుటూరు మార్చి 05(తెలుగు - వెలుగు):** దాతృత్వం, ఉపవాసం, ప్రార్థనతో కూడిన మార్గాన్ని చూపించేదే యేసు ప్రేమ అని రెవరెండ్ కోలాటి రాజు తెలిపారు. భస్మ (బూడిద )బుధవారం సందర్భంగా పట్టణంలోని గోకుల్ నగర్ లో ఉన్న ఎస్ పి జి చర్చి 2 లో లెటంట్ డేస్ (ఉపవాస దినాలు) సందర్భంగా చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ కోలాటి రాజు మాట్లాడుతూ ఈ భస్మ బుధవారం ఆధ్యాత్మిక పునర్జీవనం, మానవ మరణం రెండింటి అవసరాలను వ్యక్తపరుస్తుందని ఆయన తెలిపారు. ఇది ప్రతి క్రైస్తవుడు వారి జీవితాన్ని పరిశీలించుకోవడానికి, క్షమాపణ అడగడానికి, వారి ఎదుగుదలకు ప్రేరేపిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈత మట్టలను కాల్చి బూడిద చేసి వాటిని సంఘంలోని క్రైస్తవుల నుదుటిపై సిలువ రూపంలో దిద్దారు.

# రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

**జమ్మలమడుగు మార్చి 05(తెలుగు - వెలుగు):** జమ్మలమడుగు నియోజక వర్గంలోని ఎర్రగుంట్ల మండల పరిధిలోని ఆర్టిపిపి నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించి న్యాయం చేయాలని ఎపి జెన్కో ఎండి చక్రధర్ బాబును రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మరియు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి భూపేష్ సుబ్బరామి రెడ్డిలు కోరారు. మంగళవారం విజయవాడలోని ఏపీ జెన్కో ఎం.డి కార్యాలయం నందు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మరియు భూపేష్ రెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిపిపి నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులు ఇప్పుడు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని, వారిని ఆదుకోవాలని కోరారు. అలాగే స్థానికంగా ఉన్న వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ విషయాలపై రైతులతో కలిసి వారు ఎం.డితో మాట్లాడారు.



# క్రీడా పోటీలతో మహిళలు ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్రాంతి అన్నారు. మహిళా దినోత్సవం మార్చి 8 ని పురస్కరించుకొని ముందస్తుగా జిల్లాలోని మహిళా ఉద్యోగులకు కలెక్టర్ ఆదేశాల మేరకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో వివిధ అంశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. మహిళలతో కలిసి పోటీలో పాల్గొని చెస్ , క్యారమ్స్ ఆడారు . ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మహిళల్లో ఆత్మ విశ్వాసం పొందడంతో పాటు మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుమతులు అందజేయున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా ఉద్యోగులకు రన్నింగ్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, క్యారమ్స్, టెన్నికాయిట్, స్లో అండ్ ఫాస్ట్ వాక్, బ్లోయింగ్ బెలూన్స్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ, సెంట్రల్ యూనియన్ కార్యదర్శిలు నిర్మల రాజకుమారి, టిఎన్జీవో సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వేల్పూర్ రవి ,అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌస్ ,సెంట్రల్ యూనియన్ ఆఫీస్, జిల్లా టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికారులు ,మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# కార్యదర్శులతో అత్యవసర సమావేశం నిర్వహించిన ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఈ నెల 15 వ తేదీ లోపు ఇంటి పన్ను వసూలు చేసి ఆయా పంచాయతీకి జమ చేయాలని మండల విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పెదపూడి మండల పంచాయతీ కార్యదర్శులతో ఎం ఎస్ ఎన్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న దోమలు నుండి ప్రజలను రక్షించడానికి ఫాగింగ్ చేయడం లేదా ఫినాయిల్ ఇతర మిశ్రమాలు గ్రామమంతా చల్లి ఎప్పటికప్పుడు డ్రైనేజ్ లు శుభ్రం చేయించాలని మండల విస్తారణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి సూచించారు. అదేవిధంగా చెత్త నుండి సంపద కేంద్రాలు పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని కార్యదర్శులను ఆదేశించారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



**రాయచోటి బ్యూరో , మార్చి 05(తెలుగు - వెలుగు):** రాష్ట్రంలో జరుగుతున్నటువంటి రైతు గిట్టుబాటు ధరల సమస్యలపై బుధవారం అన్నమయ్య జిల్లా జెసి కి అన్నమయ్య జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆదేశాల ప్రకారంగా రాష్ట్రం వ్యాప్తంగా జరుగుతున్నటువంటి నిరసనకు మద్దతు తెలియజేస్తూ మొన్న అసెంబ్లీలో జరిగిన బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్ ను వెంటనే మంజూరు చేసి రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు మార్చి నెలలో రైతుల అకౌంట్లో జమ చేయాలని అదేవిధంగా రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లేదా రైతుల దగ్గర ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి న్యాయం జరిగేలా చేయాలని డిమాండ్ చేశారు బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన ప్రాజెక్ట్ బడ్జెట్లను అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి అన్నమయ్య ప్రాజెక్టును తగిన బడ్జెట్ను కేటాయించి ఈ అన్నమయ్య ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు వెలిగల్లు ప్రాజెక్టు చిన్న కాలువలు పెద్ద కాలువలు పూర్తిచేసి ఆ కాలువలు కింద ఉన్నటువంటి చెరువులకు నీళ్లు అందించాలని ఈ సమావేశం లో తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి పాల్గొన్న రాయచోటి ఏరియా కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి అధ్యక్షుడు హరినాధ నాయుడు పాల్గొన్నారు

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం సద్వినియోగం చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి

**జమ్మలమడుగు మార్చి 05(తెలుగు - వెలుగు):** వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనస్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలోని సన్న, చిన్నకారు రైతులకు ఎస్సీ ఎస్టీ మరియు మహిళా రైతులకు ప్రాధాన్యత కల్పిస్తూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద వివిధ రకాల యంత్ర పరికరాలను సబ్సిడీపై పంపిణీ చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.కావున ఈ పంటలో నమోదైన రైతులు 5 సంవత్సరముల నుండి ఎలాంటి సబ్సిడీ పొందని, రైతులు భూసార పరీక్ష చేయించుకున్న రైతులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకం కింద చేతి పంపులు, బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు పవర్వీడర్ లు, గొర్రు గుంటక, విత్తన గొర్రు లాంటి ట్రాక్టరు పరికరాలను 50% సబ్సిడీ పైన రైతులకు అందజేస్తారన్నారు.

# జిల్లా కలెక్టర్ జర స్పందించండి..

- సీతారామ ప్రాజెక్టు భూ బాధితులకు న్యాయం చేయండి
- ఐదేళ్లు గడిచిన అందని నష్టపరిహారం
- ఎకరానికి 25 లక్షలు ఇవ్వాలి అంటూ రైతు సంఘం డిమాండ్



**తెలుగు వెలుగు,కామేపల్లి :** ఖమ్మం జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం జరిపిన విషయం అందరికీ తెలిసినదే.అయితే సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం ఖమ్మం జిల్లా పరిధిలో గల రైతుల వద్ద సాగు భూములను అధికారులు భూ సేకరణ చట్ట ప్రకారం ప్రభుత్వానికి అప్పగించారు. సాగు భూములు అప్పగించి సంవత్సరాలు గడిచిన బాధిత రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వకపోవడం అనేది రైతులకు శాపంగా మారింది దాంతో ఏజెన్సీ ప్రాంత రైతన్నలు ఆవేదన చెందుతున్నారు మా భూముల్లో కాలువలు తవ్వినారు కానీ మాకు పరిహారం ఇవ్వలేదు అంటూ కంటతడి పెడుతున్నారు వివరాలకు ఇలా ఉన్నాయి.. కామేపల్లి మండలం పరిధిలో సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం భూసేకరణ చట్టాల ప్రకారం 2018 లోనే దాదాపు 270 మంది రైతుల సాగు భూములను తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది దాని పూర్తి విస్తీర్ణం 516 ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అంటూ రైతు సంఘ నేత దుగ్గి కృష్ణ తెలిపారు అలాగే సీతారామ ప్రాజెక్టు కాలువలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్క రైతుకు భూ సేకరణ చట్ట ప్రకారం ఎకరానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి అంటూ డిమాండ్ చేశారు. అయితే గత ప్రభుత్వంలో అధికారులు రైతులను నమ్మించి భూములు సేకరించారనే ఆరోపణలు కూడా గట్టిగానే ఉన్నాయి మరి ఇప్పటికైనా భద్రాద్రి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి భూములు కోల్పోయిన రైతులకు భూ సేకరణ చట్ట ప్రకారం బాధిత రైతులకు న్యాయం చెయ్యాలి అంటూ కామేపల్లి మండల ప్రజలు కోరుకుంటున్నారు

# శివపార్వతుల కళ్యాణం పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 5 తెలుగు వెలుగు :**వికారాబాద్ మున్సిపల్ లోని న్యూ గాంధీ గంజ్ లో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త అర్ధ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చివరిరోజు సహస్ర కళాశాభిషేకం, అలంకారం, శివపార్వతుల కళ్యాణం, పూజ కార్యక్రమనికి విశిష్ట అతిథిగా బ్రహ్మ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు అదేవిదంగా ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్ విచ్చేసి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ మహోత్తర కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది ముఖ్య నాయకులు, ఆధ్యాత్మిక సేవా సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# వడదెబ్బ నుండి ప్రజలు రక్షణ పొందాలి

**పత్తికొండ మార్చి 05(తెలుగు - వెలుగు):** వేసవిలో ఎండలు ఎక్కువగా ఉంటాయని, అప్పుడే చాలా ప్రాంతాల్లో ఎండ తీవ్రత ఎక్కువ కనిపిస్తుందని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు,వైదధికారి సుజాత తెలిపారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండ లో ఆరోగ్య ఆయుష్ మందిర్ ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ దెబ్బ లక్షణాలు మరియు ప్రథమ చికిత్స గురించి అవగాహనా కల్పించాలని వైదధికారికి సూచించారు.ఎండలు తీవ్రముగా ఉన్నప్పుడు మనిషి శరీరములో ఉష్ణోగ్రతను నియంత్రించే కేంద్ర మం డల నాడి వ్యవస్థ దెబ్బ తినడం వలన వడదెబ్బ వస్తుంది. శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుంది. వడదెబ్బ తగిలిన వారిలో 40% మరణాలు సంభవిస్తాయి అన్నారు. ఇది చాల ప్రమాదకరమైనది.వేసవి కాలములో సాధారణంగా అపాయానికి గురి చేసేది వడదెబ్బ దానినే సన్ స్ట్రోక్ లేదా హీట్ స్ట్రోక్ అంటారు. తీవ్ర స్థాయిలో వడదెబ్బ తగిలితే ప్రాణాలు పోయే ప్రమాదము కూడా ఉంది. కనుక వడ దెబ్బ తగిలిన వ్యక్తికి తక్షణమే వైద్య సహాయం అందించాలి అని తెలిపారు.లక్షణాలు ఇలా ఉంటాయి తలనొప్పి, తలతిరగడము,నాలిక ఎండి పోవడము/ పిడచ కట్టుకుపోవడము /చెమట పట్టుకుండుట,ఎండి పోయిన చర్మముతో ఎక్కువ జ్వరం కలిగి ఉండడం, మగత కలవరింతలు,ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి.శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తి కావడం,శరీరం ఎక్కువ ఉష్ణాన్ని కోల్పోవడము వల్లచేయవలసిన పనులు వివరించి చెప్పారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి,అతని శరీరం పై వుండే దుస్తులను తొలగించి చల్లని నీటితో కడగడము కానీ, చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవడము చేయాలి,ఐస్ ముక్కలను గుడ్డతో ఉంచి శరీరాన్నితుడిచి, చల్లని గాలి తగిలేలా చూడాలి, రోగస్తులకు చల్లని నీరు లేదా ఉప్పు మరియు ఇతర లవణాలు కలిపిన నీటిని త్రాగించాలి. ఓ.ఆర్. యస్ - ద్రావకాన్ని త్రాగించాలి. అయితే ఇవన్ని భాదితునికి డాక్టరుకి చూపించే లోగా చేయవలసిన చర్యలు. స్పృహ కోల్పోతే మాత్రము సమయం వృధా చేయకుండా వైద్య సహాయం అందే ఏర్పాటు చేయాలి అన్నారు.ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలు.50 సంవత్సరముల వయస్సుపై బడినవారు తమ ప్రయాణాలలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ వెంట తీసుకొనివెళ్ళాలి అని తెలిపారు.వేడిమి ఎక్కువగా ఉన్నచోట ఎక్కువ శ్రమతో కూడిన పనిచేయడం ,హెూటల్స్ వంటగదుల్లో పనిచేసేవారు, కార్మికులు, రైతులు, నిర్మాణపనులు, ఇటుక బట్టీలలో పనిచేయువారు, రక్షకభటులు, రోడ్డుప్రక్కన వ్యాపారం చేసే చిరువ్యాపారులు మరియు ఎండలో ప్రయాణం చేసేవారు. గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు, అప్పుడే పుట్టిన పిల్లలు, పసిపిల్లలు.ముఖ్యంగా రేకుల షెడ్డులో నివసించేవారు అధిక జాగ్రతలు తీసుకోవాలి.అనారోగ్యంతో బాధపడుతున్నవారు గుండెజబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహము కలవారు.వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలుసాధ్యమైనంత వరకు మిట్ట మధ్యాహ్నం ఎండలో 12 గం. నుండి 4 గం. వరకు తిరగకుండా జాగ్రత్త వహించాలి అని సూచించారు.తప్పని సరిగా బయటకువెళ్ళ వలసిన పరిస్థితులలో ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఉప్పు కలిపిన పళ్ళ రసాలు త్రాగి బయలుదేరాలి అని తెలిపారు.వేసవి కాలములో తెల్లని దుస్తులు ధరించాలి, నల్లని వస్త్రాలు ధరించకూడదని తెలిపారు.ఆల్కాహాల్ సేవించడం వల్ల రక్తనాళాలు వ్యాకోచించి ఎక్కువ చెమట వచ్చేలా చేస్తాయని, వాటికి దూరంగా దూరంగా ఉండాలన్నారు. అది విషమ పరిస్థితి కి దోహదం చేస్తుంది అని తెలిపారు. ఆల్కహాల్ సేవించరాదన్నారు.ఇంటి గదులు ఉష్ణోగ్రతను తగ్గించడానికి కిటికీలకు తలుపులకు తెరలని వాటి వేడిని తగ్గించవచ్చును అని తెలిపారు. ఫ్యాన్లు, ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండిషనర్లు వాడాలి. వేడిగా ఉన్నపుడు ఎండలో గొడుగు లేకుండా తిరుగరాదు.తప్పనిసరి పరిస్థుతలలోమండుటెండలో బయటికి వెళ్ళాలంటే మంచి నీటి బాటిల్ ని వెంట తీసుకోని వెళ్ళాలి అని తెలిపారు.వేసవికాలంలో బయటకు వెళ్ళే అవసరం ఉంటే ఉదయం/సాయంత్రం సమయాలలో వెళ్ళేలా ఏర్పాటు చేసుకోవాలి.తలకు తెల్లని టోపీ, లేక రుమాలు లేకుండా ఎండలో తిరుగరాదన్నారు. వడదెబ్బకు గురి అయిన వారు కోలుకుంటున్న లక్షణాలు లేనిచో శీతల వాతావరణంలో దగ్గరలోని హాస్పిటల్ చేర్చటంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రిలో చేరాలి అన్నారు. కార్యక్రమంలో వైదధికారి సుజాత, వైద్య సిబ్బంది కరుణ, చముండే శ్వారి, ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

**● కడప పార్లమెంటు సమన్వయ కర్త తాతంశెట్టి నాగేంద్ర ● మార్చి 14న పిఠాపురంలో పులివెందుల నియోజకవర్గ జనసైనికులు తప్పక హాజరవ్వాలి ● కడప జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్**



**వేంపల్లి మార్చి 05(తెలుగు - వెలుగు):** ఈనెల 14వ తేదీన కాకినాడ జిల్లా పరిధిలోని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యేగా పట్టం కట్టిన పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవానికి పులివెందుల నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో జనసైనికులు ఆవిర్భవ సభకు చేరుకొని విజయవంతం చేయాలని కడప పార్లమెంటు సమన్వయ కర్త తాతంశెట్టి నాగేంద్ర మరియు జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. వేంపల్లి పట్టణ పరిధిలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బుధవారం ఉదయం ఆవిర్భావ సభకు సంబంధించిన పోస్టర్లను వారు నియోజకవర్గ జనసేన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అందులో భాగంగా వారు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద పండుగల జరుపుకునే కార్యక్రమం ఈ "జనసేన పార్టీ ఆవిర్భావ సభ" అని, ఇందుకు కేంద్ర స్థాయిలో మన పార్టీ బలాన్ని జనసేన నాయకుల సత్తాని చాటిచెప్పే విధంగా పనిచేయాలని జనసేన నాయకులుకు పిలుపునిచ్చారు. అదేవిధంగా జనసేన పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి పవన్ కళ్యాణ్ సముచిత స్థానం కల్పిస్తారని, పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఏటువంటి ఇబ్బందులు పడకుండా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమానికి వెళ్లే ప్రతి జన సైనికుడికి కూడా సంబంధిత సదుపాయాలను ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అందుకు మీ వివరాలను పులివెందుల నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి 7 మండలాలలోని జనసేన నాయకులు తెలియజేస్తే వారు మీకు సహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పులివెందుల నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు డాక్టర్.దాసరి రవిశంకర్, పులివెందుల సమన్వయ కర్త డా.హరీష్, మైదుకూరు జనసేనా పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ భరత్, కమలాపురం ఇన్చార్జి వేణు, కడప జనసేన పార్టీ నాయకులు తుంగ రమణ, జీవి రమణ, శివ, వేంపల్లి జనసేనా నాయకులు రమణ, మా భాష, మహేష్, సాయి, పులివెందుల నాయకులు ఉమర్, యువరాజు, షరీఫ్ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# న్యాయవాది వృత్తిలో సీనియర్ల సలహాలు పాటించాలి



**పత్తికొండ మార్చి 05(తెలుగు - వెలుగు):** కొత్తగా న్యాయవాది వృత్తిలోకి వస్తున్న వారు సీనియర్ల సలహాలు సూచనలు పాటించి అభివృద్ధి చెందాలని సీనియర్ న్యాయవాదులు సూచించారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండ న్యాయవాదుల సంఘం భవనంలో న్యాయవాదిగా పుచ్చకాయల మాడకు చెందిన పోస్టల్ ఆంజనేయ కుమారుడు జగ్గలి రంజిత్ కుమార్ న్యాయవాదిగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ కు సంఘం అధ్యక్షుడు రంగస్వామి సభ్యత్వం అందజేశారు. ప్రతిరోజు కోర్టుకు హాజరై కేసులు జరిగే విధానాన్ని, కచ్చిదారుల వివరాలను, కేసు యొక్క వివరాలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. న్యాయశాఖలో వచ్చే ఉద్యోగ అవకాశాలు సైతం అందిపుచ్చుకోవాలని సీనియర్ న్యాయవాదులు సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# దోమ కాటుకు గురి కావొద్దు - అనారోగ్యం బారిన పడవద్దు

**● దోమ కాటుకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**● జిల్లా మలేరియా అధికారి మనోరమ**



**వేముల మార్చి 05(తెలుగు - వెలుగు):** "దోమ కాటుకు గురి కావొద్దు - అనారోగ్యం బారిన పడవద్దు" అని, దోమ కాటుకు గురి కాకుండా మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, జిల్లా మలేరియా అధికారి మనోరమ పేర్కొన్నారు. వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్థానిక బెస్తవారిపల్లె సమీపంలో ఉన్న రోడ్డు నిర్మాణ కార్మికులకు సంబందించిన కంపెనీ వారు నిర్మించిన తాత్కాలిక నివాస గృహాలను బుధవారం ఉదయం జిల్లా మలేరియా అధికారి మనోరమ సందర్శించారు. అందులో భాగంగా హెచ్.ఆర్ కు కార్మికులు దోమ కాటుకు గురుకాకుండా తీసుకోవసల సిన జాగ్రత్తలు గురించి తగు సూచనలు ఆమె తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోధ వ్యాధి మరియు మెదడువాపు వ్యాధి వంటి వ్యాధులు వస్తాయన్నారు. కావున కార్మికులు దోమకాటుకు ఎవరు గురికాకుండా రాత్రి సమయంలో దోమతెరలు వాడాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, వాడుతున్న కూలర్ నీటిని వారానికి ఒకసారి నీరు మార్చాలని సూచించారు. అలాగే దోమల నివారణ కొరకు ఏ.సీ.ఎం మందు పిచికారి చేస్తామని తెలిపారు. జిల్లా సహాయ మలేరియా అధికారి వెంకటరెడ్డి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్ వైజర్ రమేష్, సి.హెచ్.ఓ వీణా కుమారీ, ఆరోగ్య కార్యకర్తలు నాగేశ్వరీ, గోపాల్, ఆశా కార్యకర్తలు లక్ష్మిదేవి, శాంతి మరియు కార్మికులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధరల హామీ చట్టాన్ని అమలు చేయాలి..

**● డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి**



**దేవనకొండ మార్చి 05(తెలుగు - వెలుగు):** రైతాంగానికి మండల గిట్టుబాటు ధరల హామీ చట్టాన్ని అమలు చేయాలని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె. నాగేంద్ర, రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కండప్ప, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు దాదాపుగా 200 రకాల పంటలకు పైగా పండిస్తున్న కేవలం 20 నుంచి 25 రకాల పంటలకే మద్దతు ధర ప్రకటిస్తున్నాయన్నారు. అది కూడా స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అమలు చేయడం లేదన్నారు. ఏ గ్రేడ్ మిర్చి ధర ప్రస్తుతం 17000 గా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 11700 ఇస్తున్నామని చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతుల పేరు చెప్పి అధికారాలు చేపట్టి పబ్బం గడుపుకొని రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఏపీ అంటే అమరావతి పోలవరమే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రైతు సమస్యలు, పెండింగ్ ప్రాజెక్టుల పైన కూడా దృష్టి సారించాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, నకిలీ విత్తనాలు, పురుగు మందులను అరికట్టి రైతుకు ప్రోత్సాహకం అందించకపోతే రైతు మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కావున రైతు సమస్యల పైన రైతాంగం పైన ప్రభుత్వం దృష్టి సారించకపోతే జిల్లా వ్యాప్తంగా రైతు చైతన్య యాత్రలు నిర్వహించి రైతులను చైతన్య పరచి రైతు ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు కృష్ణ, రవికుమార్, అనుమప్ప, కోదండ, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**● రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యా రాణి**

**కర్నూలు మార్చి 05(తెలుగు - వెలుగు):** మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యా రాణి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. మార్చి 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యా రాణి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత, అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, భద్రతా, రక్షణ, గౌరవం తెలియ చేస్తూ అన్ని శాఖల సమన్వయంతో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మహిళా ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లిమహిళా సాధికారతను చాటేలా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించాలిలిజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మహిళా సాధికారతను చాటేలా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మహిళా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. డి ఆర్ డి ఎ, మెప్మా శాఖలు కీలక పాత్ర పోషించాలన్నారు. మహిళా సంఘాల్లో విజయవంతంగా వ్యాపారాలు చేస్తున్న వారిని, పారిశ్రామిక వేత్తలు తదితరులను ఈ వేడుకలకు ఆహ్వానించాలన్నారు. ఆయా రంగాల్లో విజయాలు సాధించిన మహిళలను ఆహ్వానించి సన్మానం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద బ్యాంకు రుణాల మంజూరు, బ్యాంక్ లింకేజి, ఇతర ఆర్థిక సహాయాలు మహిళా లబ్దిదారులకు మెగా చెక్ లు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నైపుణ్యాభివృద్ధి లో భాగంగా శిక్షణ పొందుతున్న వారిని కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు. జీవనోపాధిని పెంచే రాపిడో ఎలక్ట్రిక్ బైక్స్ వంటి ఆస్తుల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా ఒక సెంటర్ ను గుర్తించాలని కలెక్టర్ బీసీ కార్పొరేషన్ ఈడీని ఆదేశించారు.. అలాగే ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ ల ద్వారా ఆర్థిక సహాయం, శిక్షణ కు సంబంధించిన మహిళా లబ్ధిదారులకు మెగా చెక్ లు,



ఇతర సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆయా శాఖలకు సంబంధించిన స్టాళ్లను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మహిళా ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ఆహ్వానాలు పంపాలని కలెక్టర్ డిఆర్వో, ఐసిడిఎస్ పిడి లను ఆదేశించారు. సుమారు మూడు వేల మంది మహిళలు పాల్గొనేలా సమావేశపు వేదికను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రకాశం జిల్లాలో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొనున్నారని, ముఖ్యమంత్రి సందేశం, లైవ్ కార్యక్రమాన్ని వీక్షించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశం లో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , ఐసిడిఎస్ పిడి నిర్మల, మెప్మా పీడీ నాగ శివ లీల, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, ఎల్ డి ఎం రామచంద్రరావు పాల్గొన్నారు.

# బిటీపీ భూసేకరణకు కేటాయింపులు పెంచండి

**● అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి**



**బొమ్మనహల్ మార్చి 05(తెలుగు - వెలుగు):** హంద్రీ- నీవా పథకానికి చేసిన బడ్జెట్ కేటాయింపుల్లో భూ సేకరణకు నిదులు పెంచాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాటి అసెంబ్లీ సమావేశంలో హంద్రీ నీవాపై ఆయన అనుబంధ ప్రశ్నలో మాట్లాడుతూ, జీడిపల్లి - బిటీపీ ప్రాజెక్టు పనులు వేగవంతమయ్యేలా బడ్జెట్లో సవరణలు చేయాలని కోరారు. హంద్రీ నీవా పనులకు బడ్జెట్లో రూ.2300 కోట్ల కేటాయింపులతో ప్రాజెక్టు భవిష్యత్తు పై ప్రజల్లో విశ్వాసం కలిగినట్లు అయిందన్నారు. హెచ్.ఎన్.ఎస్.ఎస్.మొదటి దశలో అంతర్భాగంగా చేపడుతున్న జీడిపల్లి - భైరవాణితిప్ప ప్రాజెక్టు భూ సేకరణకు రూ.60 కోట్లు కేటాయింపు సరిపోదని అభిప్రాయపడ్డారు. బడ్జెట్లో భూసేకరణకు కేటాయింపులు పెంచుతూ బడ్జెట్ పునర్విభజన చేయాలని కోరారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సంబంధిత మంత్రికి కాలవ విజ్ఞప్తి చేశారు. జీడిపల్లి - భైరవాణితిప్ప, జీడిపల్లి - పేరూరు ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో ఈ ఏడాదిలోనే పూర్తి చేయటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2019 ఎన్నికల ముందు హంద్రీనీవా ప్రాజెక్టును మరింత విస్తరిస్తానన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రజలను నిలువునా వంచించారన్నారు. ఐదేళ్ల వైసిపీ పాలనలో కనీసం గంపెడు మట్టి కూడా ఎత్తలేదని ధ్వజమెత్తారు. కేవలం రాజకీయాలకు మాత్రమే ఈ ప్రాజెక్టును వైకాపా ఉపయోగించుకొంటోందని ఆరోపించారు. తరతరాల కరువుకు శాశ్విత చిరునామాగా చెప్పుకునే రాయలసీమకు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీఆర్ ఇచ్చిన గొప్ప వరంగా హంద్రీనీవా ప్రాజెక్టును అభివర్ణించారు. సీమ సాగునీటి రంగానికి వెన్నెముకగా చెప్పుకునే ఈ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తిచేసి అన్ని చెరువులు నింపాలని కోరారు. అప్పుడే సీమ శాశ్విత కరువు నివారణ సాధ్యమన్నారు. ముఖ్యంగా రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం పూర్తి స్థాయిలో నెరవేరుతుందన్నారు.

# అంబేద్కర్ గురుకులంలో విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి

**ఉరవకొండ 05(తెలుగు - వెలుగు):** ఉరవకొండ పట్టణంలో శివరాం రెడ్డి కాలనీలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో అపరిశుభ్రత తాండవిస్తోంది. విద్యార్థి నలపట్ల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నందు, అరుణ్ రషీదులు ఆరోపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా 3000 వేలు మంది విద్యార్థినిలు విద్యను అభ్యర్థిస్తున్నారు, అడుగడుగునా ఆపరిశుభ్రత తాండవిస్తుందని ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా చెప్పనా నిర్లక్ష్యంగా నిధులు నిర్వహిస్తున్నారని మండి పడ్డారు ,పాఠశాల చుట్టూ మైదానంలో పిచ్చి మొక్కలు పెద్ద కాంపౌండ్ ఎత్తు పెరిగిన, కూడా పట్టించుకున్న



పాపాన పోలేదు , బాత్రూంలో అయితే దుర్వాసన వెదజల్లుతున్నా పట్టించుకోవడంలేదు మురికి కాలువలో చెత్త చెదారం పడి దుర్వాసనతో, దోమలు విపరీతంగా కుట్టడంతో అనారోగ్యం పాలు కావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ఏమో జిల్లా అధికారులు మాత్రం పాఠశాలలో శుభ్రతపరచండని అధికారులు తెలియజేస్తే పాఠశాలలో ఉన్న ప్రిన్సిపాల్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ నేతలు మండిపడ్డారు. ప్రిన్సిపాల్ పై తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని జిల్లా అధికారులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు, పట్టణ నాయకులు నందూ, అరుణ్ రషీద్ నాయకులు, తరుణ్, వంశీ, అశోక్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు...

# వై.యస్.ఆర్ నగర్‌లో హిందు, ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికను సర్వే చేసిన అధికారులు

**38వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు**



**నంద్యాల,మార్చి 05(తెలుగు - వెలుగు):** స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్‌లో హిందు,ముస్లిం,క్రిస్టియన్ కోసం కేటాయి ంచిన స్మశాన వాటిక ఉపయోగకరంగా లేకుండా పోయింది అని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఆద్వర్యంలో స్మశాన వాటిక కోసం ప్రత్యేక నిధులు కేటాయించి దానిని ప్రజలు అందరికి ఉపయోగకరంగా చేయాలి అని జిల్లా సర్వేయర్, మండల సర్వేయర్ ద్వారా ఎవరికి ఎంత స్థలం కేటాయించాలి అని అధికారులు సర్వే చేశారు. వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు.

# ఎన్ఎంయు వ్యవస్థాపకునికి నివాళులు



**ఆళ్లగడ్డ,మార్చి 05(తెలుగు - వెలుగు):** నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులు, రాజీవ్ రత్న అవార్డు గ్రహీత, ఆర్టీసీ కార్మికుల ఆశాజ్యోతి పెండ్యాల రామ్మోహన్ రావు 20వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ డిపో నందు ఘనంగా నిర్వహించారు. ఎన్ఎంయు డిపో సెక్రెటరీ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు నివాళులు అర్పించడం జరిగింది. అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని సభను జయప్రదం చేసినారు . నాయకులు స్వర్గీయ రామ్మోహన్ రావు గురించి సేవలును గొప్పగా చెప్పడం జరిగింది. ప్రెసిడెంట్ వి పి రెడ్డి , లక్ష్మీకాంత్ లు పాల్గోన్నారు.

# ద్విచక్ర వాహనదారులకు సీఐ వంశీధర్ సూచన



**సిరివెళ్ల,మార్చి 05(తెలుగు - వెలుగు):**ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను తప్పని సరిగా పాటించాలని సిరివెళ్ల సీఐ వంశీధర్ బుధవారం తెలిపారు. ద్విచక్ర వాహనంపై వెనక ప్రయాణించే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని ఆయన సూచించారు. లైసెన్స్ లు లేకపోతే కేసులు నమోదు చేయడం జరుగు తుందని ఆయన హెచ్చరిం చారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వ వద్దని సీఐ వంశీధర్ హెచ్చరించారు.

# బాల్య సంరక్షణ.. అంగన్వాడి ధ్యేయం

**రుద్రవరం,మార్చి 05(తెలుగు - వెలుగు):** బాల్య సంరక్షణ మరియు విద్య అంగన్వాడి ధ్యేయమని అంగన్వాడి కార్యకర్తలు అన్నారు. బుధవారం మండల కేంద్రం రుద్రవరంలోని 7వ అంగన్వాడి కేంద్రంలో బాల్య సంరక్షణ మరియు విద్య(ఈ సి సి ఈ ) డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బిడ్డకు న్యాయమైన ప్రారంభం అవసరం పిల్లల మెదడు అభివృద్ధి ఎక్కువగా మొదటి 6 సంవత్సరాలలో జరుగుతుందని మరియు భవిష్యత్తులో నేర్చుకోవడం ఆరోగ్యం మరియు జీవిత విజయం పునాది వేస్తుందన్నారు. అనంతరం బరువు తక్కువగా ఉన్న పిల్లలకు బరువులు ఎత్తులు వేసి తల్లులకు సరైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో ప్రతిరోజు నేర్పించే ఆటపాటల విద్యను ప్రతి నెల 5వ తేదీన పిల్లలు తల్లులను వారి కుటుంబ సభ్యులను ఆహ్వానించి ప్రీస్కూల్ మెటీరియల్ ప్రదర్శించి పి పి 1, పి పి 2 బుక్స్ రాయించి పిల్లల ప్రోగ్రెస్ ను తల్లులకు చూపించడం జరుగుతుందన్నారు. అనంతరం 7వ అంగన్వాడి సెంటర్లో 3సంవత్సరాలు పూర్తయి 4సంవత్సరంలో అడుగు పెడుతున్న చిన్నారికి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సువర్ణ ,సుశీల, మాబుచాన్ ,సుజాత, రసూల్ బి ,గురమ్మ, దేవమ్మ ,సరిత ,లక్ష్మీ నరసమ్మ తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# నాణ్యమైన గుణాత్మక విద్యను అందడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం

**• జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప టౌన్ మార్చి 05(తెలుగు - వెలుగు):** జీవో 117 ఉపసంహరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందడమే కాకుండా.. వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జీవో 117 ఉపసంహరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే.. సన్నాహక మార్గదర్శకాలపై.. క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ, నివేధికల సమర్పణ తదితర అంశాలపై... సంబంధిత విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జీవో 117ను ఉపసంహరించిన తర్వాత అందుకు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ప్రారంభించిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఇప్పటికే సన్నాహక మార్గదర్శకాలపై ఉత్తర్వులు కూడా విడుదల చేసిందన్నారు. 2 నెలల పాటు క్షేత్రస్థాయిలో కూడా సంబంధిత శాఖల అధికారులు, పాఠశాలల అభివృద్ధి కమిటీ ప్రతినిధులల్లి, పలువురు మేధావులతో అధ్యయనం చేలాట్టడం జరిగిందన్నారు. సంబందిత అధ్యయనానికి సంబంధించిన నివేదిక రిపోర్టును పరిగణలోకి తీసుకుని.. ప్రభుత్వం సూచించిన ప్రమాణికాల ఆధారంగా జిల్లాలోని పాఠశాలలలో కొంత మార్పును చేయడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత కొత్తగా జారీచేసే జీవో ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కాగా.. జీవో 117తో ప్రాథమిక విద్యావ్యవస్థకు నష్టం వాటిల్లుతుందని పలువురు ఉపాధ్యాయులు, మేధావులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలను ప్రతిపాదించారు. శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2 తరగతులు ఉంటాయి. వీటిని మహిళా, శిశు సంక్షేమ శాఖ నడుపుతుంది. ఫౌండేషనల్ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2, 1-2 తరగతులుంటాయి. బేసిక్ ప్రైమరీ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2, 1- 5 తరగతులు ఉంటాయి. మోడల్ ప్రైమరీ స్కూల్‌లోనూ ప్రీప్రైమరీ 1, 2, 1-5 తరగతులుంటాయి. వీటిలో ప్రతి తరగతికి ఒక్కో టీచర్ చొప్పున ఉంటారు. ఉన్నత పాఠశాల్లో 6-10 తరగతులుంటాయి. ఇక ప్రాథమిక పాఠశాలల్లో వేటిని మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా మార్చాలో గుర్తించేందుకు మండల స్థాయి, క్లస్టర్ స్థాయిలో కమిటీలను నియమించడం జరిగిందిన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటీ వార్డుల్లో ఈ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలకు వెనక్కి తీసుకురవడం జరుగుతోందన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6-8 తరగతుల విద్యార్థుల సంఖ్య 30, అంతకంటే తక్కువగా ఉంటే అక్కడి తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి, దాన్ని ప్రాథమిక పాఠశాలగా మారుస్తారు. ఈ తరగతుల్లో విద్యార్థుల సంఖ్య 60, అంతకంటే ఎక్కువ ఉంటే ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేస్తారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 30 నుంచి 60 మధ్యలో ఉంటే బడిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటారన్నారు. అంతేకాకుండా కొత్త పాఠశాలలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల కేటాయింపులోనూ మార్పులు చేయనున్నారన్నారు. జిల్లాలోని ప్రాథమికోన్నత పాఠశాలల స్థానంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు నిర్వహణలోకి వస్తాయి తప్ప.. ప్రాథమిక పాఠశాలల తరగతులు మారుతాయే తప్ప ఆ పాఠశాలలను మూసివేసే ప్రసక్తి వుండదన్నారు. ఈ అంశాన్ని గుర్తుంచుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తిస్థాయి వివరణలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తీసుకోనున్న 117 రద్దు ద్వారా... అన్ని పాఠశాలలకు మంచి భవిష్యత్తు వుండనుందన్నారు. మంచి వాతావరణం, ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణం, అనుకూలమైన మౌలిక సదుపాయాలు ఉన్న పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా గుర్తించాలన్నారు. జిల్లాలో బేసిక్ ప్రైమరీ పాఠశాలలను ప్రమోట్ చేస్తున్నారంటే... అందుకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని.. మనం తీసుకునే నిర్ణయాలు పిల్లలను నాణ్యమైన విద్యకు దగ్గర చేసే విధంగా ఉండాలన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీలు, మండల సమాఖ్య సభ్యులతో కులంకుశంగా మాట్లాడితేనే... సరైన నిర్ణయాలు బయటకు వస్తాయన్నారు. ప్రతి మహిళా సమాఖ్య సభ్యురాళ్లు కూడా దాదాపు తల్లుల బాధ్యతను పోషిస్తుంటారు కవట్టి.. పిల్లల ఆలనా పాలనా.. చదువు సంధ్య అనేవి ఆయా గ్రామాల్లోని కంటే తల్లులకే బాగా తెలుసునని గుర్తు చేశారు. విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందేంచే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను ఉపసంహరించే యోచనలో ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే.. అందరి అభిప్రాయాలను పరిగాణలోకి తీసుకుని విలువైన, న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శంషీరుద్దున్, మండల విద్యాశాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# సంతృప్త స్థాయిలో ఆరోగ్య సేవలు అందించండి

**• వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**




**కడప మార్చి 05(తెలుగు - వెలుగు):** గ్రామ,పట్టణ స్థాయిలో వైద్యారోగ్య శాఖలో వైద్యాధికారులు,అనుబంధ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ.. ప్రజలకు సంతృప్త స్థాయిలో ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించారు.బుధవారం కలెక్టరేట్లోని పి.జి.ఆర్.ఎస్ హాలులో ఆరోగ్యశ్రీ, అనుబంధ ఆస్పత్రులు ,పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వైద్యులతో ఆరోగ్య సూచికలు, వైద్య శాఖ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని.. వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు.మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వ్యాధులు విజృంభించకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనిదీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో ప్రస్తుత స్టేటస్ ఓపి,ఐపి, డెలివరీలు, ఇమ్యూనైజేషన్ వంటి రోజువారి డేటాను నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్క పీ.హెచ్.సి సెంటర్లోని వైద్యాధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలన్నారు. పీ.హెచ్.సి పరిధిలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందించేలా పనిచేయాలన్నారు. వైద్యాధికారులు క్రమం తప్పకుండా ప్రతిరోజు విదులకు హాజరవుతూ.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లు,అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఉత్తమమైన మౌలిక వసతుల సదుపాయాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ నిబద్ధతతో తమ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందే వైద్య సేవలు, వైద్యాధికారుల పనితీరు, ఆరోగ్య కేంద్రాల్లో ఓపి ల నమోదు సంఖ్యను పెంచేలా చూడాలన్నారు. ప్రణాళికా ప్రకారం సుఖ ప్రసవాలు ఇమ్యునైజేషన్ వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం, మాతృ, శిశు మరణాల సంఖ్యను తగ్గించడం, 104 వాహనాల షెడ్యూలు, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు,తదితర ఆరోగ్య సేవలపై వైద్యాధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఒపి, ఐపి,ల్యాబ్ టెస్టు, డెలివరీ వంటి ఆరోగ్య సేవలలో %కా% గ్రేడ్ సాధించి.. రాష్ట్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ర్యాంకింగ్ లో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పర్ఫామెన్స్ ఇండికేటర్స్ లో మంచి ప్రతిభ చూపిన వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యాధికారులు మూడు నెలల ప్లాన్ అఫ్ యాక్షన్ పైన పి పి టి ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే హెల్త్ ప్రోగ్రామ్స్ ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన పారామీటర్స్‌లను మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ బాలంజనేయులు,డీసీహెచ్ఎస్ ఇన్చార్జి కరిముల్ల , కడప డిప్యూటీ డిఎంహెచ్ఓ ఉమా మహేశ్వర రావు,బద్వేల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్,పులివెందుల డిప్యూటీ ఖాజా మొయినుద్దీన్,జమ్మలమడుగు డిప్యూటీ డిఎంహెచ్ఓ శివ ప్రసాద్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్స్, పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజారోహణం

**• దిగువలో ఉత్సవాలకు అంకురార్పణతో శ్రీకారం**





**ఆళ్లగడ్డ,మార్చి 05(తెలుగు - వెలుగు):** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజైన బుధవారం ధ్వజారోహణ కార్యక్రమం కడ రమణీయంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం వేకువజామునే ధ్వజస్తంభానికి గరుత్మంతుని చిత్రపటాన్ని ఎగురవేసి ఉత్సవాలకు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహి ంచారు. ఉత్సవమూర్తులైన శ్రీ జ్వాల నరసింహ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పల్లకిలో కొలువుంచి ఆలయ మడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం భేరి పూజ నిర్వహించి సర్వదేవతలకు ఆహ్వానం పలికారు. రాత్రి సింహ వాహనంపై శ్రీ జ్వాల నరసింహ స్వామి కొలువుదీరి మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. **దిగువ అహోబిలంలో ....** దిగువ అహోబిలం లో బుధవారం సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధాన అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విశ్వక్సేనుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఆలయం వెలుపల ఉన్న మండపం వద్దకు విశ్వక్సేనుని ఊరేగింపుగా తీసుకొని వచ్చి మండపంలో ఆసీనులను చేశారు. అనంతరం అర్చకులు ఎదురుగా ఉన్న విశ్వక్సేనుని కొలిచి హారతి అందజేశారు.ఈ సందర్భంగా అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మహాసంకల్పం,శుద్ధ పుణ్యాహవాచన కార్యక్రమాలను నిర్వహించారు.ప్రత్యేక పూజల అనంతరం మండపంలోని మట్టిని సేకరించి ఆలయ అర్చకులు వేదపండితులు పాలికలతో నవధాన్యములు కలిపి పూజలు నిర్వహిం చారు. **నేడు అహోబిలంలో....** ఎగువ అహోబిలంలో గురువారం ఉత్సవ మూర్తి శ్రీ జ్వాల నరసింహ స్వామి హంస వాహనంపై కొలువుదీరనున్నారు. రాత్రి సూర్యప్రభ వాహనంపై స్వామి ఊరేగ నున్నారు. దిగువ అహోబిలంలో ఉదయం అహోబిలం మఠం 46వ పీఠాధిపతి స్వామి ఆధ్వర్యంలో ఉత్సవ ధ్వజారోహణ కార్యక్రమం జరగనుంది. సాయంత్రం భేరి పూజ అనంతరం ఉత్సవమూర్తి శ్రీ ప్రహ్లాద వరద స్వామి సింహ వాహనంపై కొలువుదీరి ఆలయ మాడవీధుల గుండా ఊరేగనున్నారు. ఈ ఉత్సవాలు అహోబిలం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మణిందర్ / అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్ ల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి.



తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



# విద్యార్థుల త్రాగు నీరు కొరకు 6లక్షలతో ఆర్.ఓ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ

- యుసీఐఎల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్
- వేముల ఐటిఐలో "స్వచ్ఛతా పక్వాడ" కార్యక్రమం నిర్వహణ




**వేముల మార్చి 05(తెలుగు - వెలుగు):** వేముల మండల పరిధిలోని స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మరియు ఐ.టి.ఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) విద్యార్థుల త్రాగునీటి కొరకు సుమారు ఆరు లక్షల రూపాలతో ఆర్.ఓ ప్లాంట్ నిర్మాణమునకై యూసీఐఎల్ (యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ భూమి పూజచేశారు.మండల కేంద్రంలోని ఐ.టి.ఐ లో బుధవారం ఉదయం వారు యూసీఐఎల్ బృందంతో కలిసి "స్వచ్ఛతా పక్వాడ" కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా..ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులకు సే నో టు ప్లాస్టిక్ జ్యూట్ బ్యాగ్స్ ను యు.సి.ఐ.యల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ అందించారు. ఈ కార్యక్రమంలో ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ సుగునావతి,జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రామసుబ్బయ్య,చీఫ్ సూపెరడెంట్ విజయ్ కుమార్,సి.యస్.ఆర్ అధికారి డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, అడిసినల్ సూపెరడెంట్ సివిల్ యశ్వన్త్,సి.యస్.ఆర్ కో-ఆర్డినేటర్ గంగిరెడ్డి మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు ధర్నాను విజయవంతం చేయండి

- ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలి



**ఉరవకొండ మార్చి 05(తెలుగు - వెలుగు):** ఉరవకొండ మండలంలో ఆటో జాత తో 12 గ్రామాల్లో రైతు సంఘం నాయకులు పర్యటించి ఏడో తారీఖు జరగబోయే పాదయాత్ర జయప్రదం చేయాలని పెద్ద ఎత్తున రైతులు కౌలు రైతులు, కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ మధుసూదన్నాయుడు మాట్లాడుతూమిరప రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి, క్వింటా 50వేలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. రెండు సంవత్సరాలుగా మిరపకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రోజు రోజుకు ధర పడిపోతుండడంతో ఏసీ గోడౌన్ లలో మిరప పంట నిల్వ చేసుకుని చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నారు. ప్రస్తుత ధర గోడౌన్ల బాడుగ కట్టడానికి కూడా వచ్చే పరిస్థితి లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. గిట్టుబాటు ధర ప్రకటించకుండా రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు ప్రస్తుత మద్దతు ధర రూ.11780 రైతులకు గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదు, రైతుల వద్ద ఉన్న పంట కొనుగోలు చేయకుండా ప్రధానంగా ఎగుమతులు చేయడానికి అనుమతులు లేకపోవడంతో వ్యాపారులు ధరలు తగ్గించారు. గత మూడు సంవత్సరాల ముందు 60 నుండి లక్ష రూపాయలు పలికిన ధర ప్రస్తుతం 20 వేల లోపు మాత్రమే వుండడం దారుణం. ఒకవైపు పంటపెట్టుబడి ఖర్చులు పెరిగిపోతుంటే మరోవైపు ధర భారీగా తగ్గిపోవడం రైతులు నట్టేటమునిగిపోతున్నారు. ఎకరాకు 30 క్వింటాలు దిగుబడి రావలసి వుండగా ఈ సంవత్సరం అతివృష్టి అనావృష్టి వల్ల అత్యధిక ప్రాంతాల్లో 5 క్వింటాళ్లు కూడా రాలేదు. కావున ప్రభుత్వం జోక్యం చేసుకొని మిరప పంటను క్వింటాల్ 50 వేల తో కొనుగోలు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలి. గత రెండు సంవత్సరాలుగా ఏసీ గోడౌన్ లలో నిలువ చేసుకున్న బాడుగలను ప్రభుత్వమే చెల్లించి మిరప రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు నెట్టెం మధుసూదన్ నాయుడు ముస్తూరు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జీ సీనప్ప మురళి వీరాంజనేయులు రామాంజనేయులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో నిందితులను పట్టుకోవడంలో జాగిలాల పాత్ర కీలకం: జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**జగిత్యాల, మార్చి 05(తెలుగు - వెలుగు):** నేర నిరోధక చర్యల్లో జిల్లా పోలీస్ జాగిలాల పనితీరు ప్రశంసనీయం జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ పోలీస్ జగిలాలు (పోలీస్ డాగ్స్ ) నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, మరియు విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని,శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పోలీస్ జాగిలాలకు ఇంతకు ముందు SRSP క్వార్టర్స్ లో ఉండేది అక్కడ సరైన వసతులు లేవని జిల్లా ఎస్పీ తమ యొక్క దృష్టికి తీసుకురావడం జరిగిందని వీటికి శాశ్వతంగా గదులను కేటాయించాలని ఉద్దేశంతో వీటిని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. జగిలాలు నేరాల నిరోధం, విచారణ మరియు భద్రతాపరమైన చర్యల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. వీటి అధిక సామర్థ్యం, విశ్వసనీయత మరియు ప్రత్యేక శిక్షణ కారణంగా పోలీస్ వారికి ఎంతగానో సహాయపడతాయి అని తెలిపారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ. విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం, సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయిని అన్నారు. మాదకద్రవ్యాలు (డ్రగ్స్ ), బాంబులు (ఎక్సప్లసివేస్ ), మరియు ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయిని జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో మరియు ఆధారాల సేకరణలో వీటి పనితీరు ప్రశంసనీయమైనది అని అన్నారు. పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ, వైద్య సంరక్షణ, మరియు తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆరు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీస్ జాగిలాల కోసం గదులను ఏర్పాటుకు సహాయం చేసిన జిల్లా కలెక్టర్ కి ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ సమయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్ ను సాధించిన డాగ్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి మెడల్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు,డిఎస్పి లు రఘు చంధర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్,DCRB ,SB, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీధర్, మరియు RSIలు, డాగ్స్ హాండ్లర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**కర్నూలు మార్చి 05(తెలుగు - వెలుగు):** రాజీ కాబడే పరిష్కార దశలో ఉండే కేసులను జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసు కొని కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయమూర్తి జి. కబర్ధి అన్నారు. బుధవారం జిల్లాల్లోని ఆయా కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని,జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కర్నూలు, ప్రజలకు తెలియ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో మార్చి 8 వ న కర్నూలు మరియు నంద్యాల జిల్లాలలోని అన్ని న్యాయ స్థానాల్లో పెండింగ్ లో ఉన్న రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ మరియు ప్రిలిటిగేషన్ కేసులు పరిష్కరించకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి తెలియజేశారు.ఈ అవకాశమును కక్షిదారులు అందరూ ఉపయోగించుకోవాలని, తమ తమ కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవాలన్నారు.

# తండ్రి ఆస్తిని కాజేసిన తనయుడు

- ముగ్గురు అక్కలను మోసగించిన ఘనుడు
- తప్పుడు పత్రాలతో తారుమారు
- కమిషనర్ కు బాధితుల ఫిర్యాదు
- రెవెన్యూ అధికారి అవినీతి భాగోతం

**ఉరవకొండ మార్చి 05(తెలుగు - వెలుగు):** ముగ్గురు అక్కలకు రాసిచ్చిన తన తండ్రి భూమిని ఓ వ్యక్తి మోసగించి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో మోసగించారు. ఈ విషయమై బాధితులు ల్యాండ్ రెవెన్యూ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. సమగ్ర విచారణ జరిపి భాగ్యలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.అనంతపురం జిల్లా గుత్తి మండలం పుల్లేటి ఎర్రగుడి గ్రామంలో నేసే ముసలప్పకు సర్వే నంబర్26/A2 లో3.08 ఎకరాల భూమి ఉంది. ముసలప్పకు 5 మంది సంతానం. 1.శ్రీమతి లక్ష్మీదేవి 2. కరిబసీ3. దేవేంద్రప్ప 4. శ్రీమతి నాగరత్నమ్మ5. శ్రీమతి లక్ష్మీదేవమ్మ ఐదుగురు సంతానం ఈ భూమిని తన ముగ్గురు కూతుళ్లకు పసుపు కుంకానికి ఇచ్చారు. పట్టాదారు పాసుపుస్తకాల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారు . తమ తండ్రి అయిన ముసలప్ప మరణ ధ్రువీకరణ పత్రం, వంశవృక్షం తీసుకొని వస్తే చేస్తామని రెవెన్యూ వారు నమ్మబలికారు. అయితే రెవెన్యూ అధికారులు లాలూచీపడి వరసకు అన్నా / తమ్ముడైన దేవేంద్రప్ప పేరిట అక్రమంగా నమోదు చేశారు నేసే ముసలప్పకు చెందిన ఈ భూమి 01-01-1995 నుంచి 31-12-19 83 వరకు. గుత్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ మేరకు ఆయన పేరిట రిజిస్టర్ అయింది. ఇటీవల చిట్టాడంగల్లో కొందరు అక్రమార్కులు ఆరవ క్రమ సంఖ్యలో ఖాతా నెంబర్ 252లో పి రంగస్వామి పేరిట1.18 ఎకరాలు కొనుగోలు చేసినట్లు అక్రమంగా తప్పుడు దస్తావేజులు సృష్టించి, అలాగే 2005లో పి అడవి రాముడు పేరిట1.2 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు తప్పుడు దస్తావేజులు సృష్టించారు.ఈ తప్పుడు దస్తావేజులు సృష్టించడానికి ముసలప్ప మూడవ సంతానమైన దేవేంద్రప్ప కీలక భూమిక పోషించారు. దీనికి తోడు రెవెన్యూ అధికారులు లాలూచీపడి, చిట్టాడంగల్ లో నమోదు చేశారు.పి రంగస్వామి అడవిరాముడు అనే వ్యక్తులు నేసే ముసలప్పకు చెందిన భూమిని కొనుగోలు చేయలేదు. కొనుగోలు చేయకనే చేసినట్లు తప్పుడు రికార్డు లు సృష్టించారు. ఒకవేళ సదరు రంగస్వామి, అడవి రాముడు కొనుగోలు చేసుకున్నట్లయితే భూమిపై సంపూర్ణ హక్కులు కలిగిన ఐదుగురు సంతకాలు తీసుకోకుండా ఎలా సాధ్యమవుతుంది రెవెన్యూ అధికారులకు ముసలప్ప నుంచి కొనుగోలు చేసిన భూ దస్తావేజులు పొందుపరచకున్నప్పటికీ అక్రమంగా నమోదు చేశారు.నేసే ముసలప్ప ఎవ్వరికి ( రంగస్వామి, అడవి రాముడు కు అమ్మకాలు జరపలేదు సదరు నేసే ముసలప్ప ఎలాంటి అమ్మకాలు, పంపకాలు జరపని భూమిని మూడవ వారసుడైన నేసే దేవేంద్రప్ప కొనుగోలు చేసినట్లు రెండు నెలల క్రితం రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసినట్లు భాధితులు గగ్గోలు పెట్టారు.ఈ భూ వివాదమై ముసలప్ప ముగ్గురు వారసులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్ల రిగేలా తిరిగారు. స్వయంగా కలిసి, రాతములకంగా సైతం అభ్యంతరాలు రెవెన్యూ అధికారుల దృష్టికి తెచ్చారు. అధికారులు స్పందిస్తూ నేసే ముసలప్ప మరణ ధ్రువీకరణ పత్రం, వంశవృక్షం తీసుకొస్తే న్యాయం చేస్తామని నమ్మబలికారు. ఈ నేపథ్యంలో ముసలప్ప వారసులు ధ్రువపత్రాలు తెచ్చే ప్రయత్నాల్లో తలములకలయ్యారు.ఇదే అదునుగా చూసుకొని మూడవ వారసుడైన దేవేంద్రప్ప ఆయనకు అనుకూలంగా రికార్డులు మలుచు కున్నారు. రెవెన్యూ అధికారులకు డబ్బులు ముట్ట చెప్పి కేవలం దేవేందర్ పేరుతో మాత్రమే రికార్డుల్లో పేరు ఎక్కించారు. మిగతా వారసులమైన వారికి మొండి చేయి చూపించారన్నారు. సదరు ఆస్తిలో ముగ్గురికి సమంగా రావాల్సివాటా ఉండగా కేవలం ఒకే వ్యక్తికి పంపిణీ కానీ, అమ్మకం కానీ జరు పని ఆస్తిని దేవేంద్రప్ప పేరిట చేసిన నమోదు అక్రమాన్ని వ్యతిరేకించారు.ఈ భూ అక్రమ నమోదు విషయమై రెవెన్యూ డివిజనల్ స్థాయి అధికారి లేదా , జిల్లా కలెక్టర్ చేగాని సమగ్ర విచారణ జరిపి తప్పుడు పత్రాలతో, ఫోర్జరీ సంతకాలతో పత్రాలు సమర్పించిన దేవేంద్రప్ప, అందుకు సహకరించిన రెవెన్యూ అధికారులపై చట్టపరమైన,చర్యలు కోరుకుంటూ ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. న్యాయపరమైన ముసలప్ప నిజ వారసులు, ఆస్తి హక్కుదారులైన 1:లక్ష్మీదేవి , 2నాగరత్నమ్మ3 లక్ష్మీదే వమ్మకు చెందాల్సిన భూమిని ఏక వ్యక్తి దేవేంద్రప్ప మోసగింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.

# దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా మలేరియా అధికారి శ్రీమతి మనోరమ



**వేముల మార్చి 05(తెలుగు - వెలుగు):** - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెస్తవారిపల్లె దగ్గర ఉన్న రోడ్డు నిర్మాణ కార్మికులకు సంబందించిన కంపెనీ వారు నిర్మించిన తాత్కాలిక నివాస గృహాలను జిల్లా మలేరియా అధికారి మనోరమ సందర్శించి, హెచ్.ఆర్ కు కార్మికులు దోమ కాటుకు గురుకాకుండా తీసుకోవసలసిన జాగ్రత్తలు గురించి తగు సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమములో జిల్లా మలేరియా అధికారి .మనోరమ మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, బోధ వ్యాధి మెదడువాపు వ్యాధి వంటి వ్యాధులు వస్తాయని కావున కార్మికులు దోమకాటుకు ఎవరు గురికాకుండా రాత్రి సమయంలో దోమతెరలు వాడాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, వాడుతున్న కూలర్ నీటిని వారానికి ఒకసారి నీరు మార్చాలని దోమల నివారణ కొరకు ఏ.సీ.ఎం మందు పిచికారి చేస్తామని మనోరమ అన్నారు. కార్యక్రమములో జిల్లా సహాయ మలేరియా అధికారి వెంకటరెడ్డి. సబ్ యూనిట్ అధికారి. సిద్దయ్య. సీనియర్ అసిస్టెంట్. నరేష్. సూపర్ వైజర్ రమేష్. సి.హెచ్.ఓ వీణా కుమారీ. ఆరోగ్య కార్యకర్తలు నాగేశ్వరీ, గోపాల్ ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి. శాంతి,లక్ష్మీదేవి పాల్గొన్నారు.



# భద్రాచలం సీతారాముల కళ్యాణంనకు గోటితో తలంబ్రాలు

**వేంపల్లి మార్చి 05(తెలుగు - వెలుగు):** పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో స్వామి తలంబ్రాలకు సేంద్రియ వ్యవసాయంతో పండించిన వడ్లను వేంపల్లెలోని శ్రీ మంగళగౌరీ దేవస్థానంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో మహిళలు గోటితో వలచి తలంబ్రాలను తయారు చేశారని బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కులాయప్ప,కటిక చంద్రశేఖర్లు తెలిపారు.బుధవారం ఆలయ ంలో గౌరీదేవి అష్టోత్రాలు, లలితసహస్ర నామాలు,శ్రీ రామ సంకీర్తనలతో భక్తి శ్రద్దలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బలిజ సంఘం మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలమ్మ, బలిజ సంఘం గౌరవ సలహాదారులు నక్కా రాజారామ్,ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు ప్రవీణ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ మానండి.. బ్రతుకులు మార్చుకోండి



**పత్తికొండ రూరల్ మార్చి 05(తెలుగు - వెలుగు):** గిరిజన తండాల్లో నాటు సారా తయారీ అమ్మకాలు చేయకుండా జీవితాల్లో మార్పు చెందాలని పతికొండ ఎక్సైజ్ సీఐ విశ్వేశ్వరరావు, ఎస్సై సాయి ప్రవీణ్ అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పెల్లి మానుతాండ, గిడ్డమ్మ తండాల్లో నవోదయ 2.0 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాటు సారా తయారీ మానుకొని కొత్త జీవితాలు ప్రారంభించాలన్నారు. నాటు సారా తయారీ మానుకోకుంటే బీడీ యాక్టర్ అమలు చేస్తామని హెచ్చరించారు. నాటు సారా వల్ల కలిగే అనర్ధాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**మహబూబాబాద్,మార్చి 05(తెలుగు - వెలుగు):** మహబూబాబాద్ జిల్లాలో ఎక్సైజ్ స్టేషన్లో జిల్లా ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ ఆధ్వర్యంలో వివిధ కేసులలో పట్టుబడినటువంటి వాహనాలను వేలం వేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 88 వాహనాలకు గాను 86 వాహనాలను వేలంపాటలో పాల్గొన్న వారు కొనుగోలు చేశారు. సంబంధిత వివరాలు ఇలా ఉన్నాయి. మొత్తం 86 వాహనాలకు రూ. 11,60,400/- ధరకు వేలం నిర్వహించగా వేలంపాటలో ఇట్టి వాహనాలకు 19,69,000/- ధర రావడం జరిగిందనీ, మొత్తంగా 69.7% ఆదాయం రావడం జరిగిందనీ కిరణ్ తెలిపారు. జీఎస్టీ రూపంలో రూ. 2,73,480/- ఆదాయం రావడం జరిగింది.మొత్తం వాహనాల వేల పాట ద్వారా రూ. 22,42,480/- ఆదాయం రావడం జరిగిందని ఎక్సైజ్ అధికారి తెలిపారు. కాగా 20 20 నుండి పట్టుబడిన వాహనాలకు సంబంధించిన వివరాలను, నిశ్చిత, నిర్ణయ ధరణ ం ఖచ్చితంగా తెలుపలేదని వాహన వేలం పాటదారులు ఎక్సైజ్ అధికారులను నిలదీయగా సంక్షిప్త సమాధానంతో బదులిచ్చారు.

# తెలంగాణ రాజకీయాలలో కొత్త అధ్యాయం

**హనుమకొండ,మార్చి 05(తెలుగు - వెలుగు):** ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ అంజిరెడ్డి కి ఓటు వేసి వారి యొక్క విజయానికి కారకులైన ప్రతి ఒక్క పట్టభద్రుడికి నా శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి గౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని డబ్బులతో రాజకీయాలలో గెలవాలనుకునే వారికి అంజి రెడ్డి గెలుపు ఒక చెంప పెట్టు అని, మొన్న పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్రంలో పార్టీలు డబ్బులు పంచినా.., బండి సంజయ్ కుమార్ ఒక్క రూపాయి కూడా పంచకుండా రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలుపొందడం జరిగిందని, అంజి రెడ్డి ఎమ్మెల్సీగా ఒక్క రూపాయి కూడా పంచకుండా గెలుపొందడం అనేది ఇది పట్టభద్రుల, నిరుద్యోగుల విజయంగా మనం చెప్పుకోవచ్చని, మరొక్కసారి పట్టభద్రులకి అదే విధంగా ఉపాధ్యాయులకి నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నానని బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి గౌడ్ పేర్కొన్నారు.

# 16న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- 16న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి
- 16న స్టేషన్ ఘనపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన..
- వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి
- స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లాంచనంగా ప్రారంభం
- నియోజకవర్గకేంద్రంలో 50వేల మందితో భారీ బహిరంగ సభ
- నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలి







**హనుమకొండ, మార్చి 05(తెలుగు - వెలుగు):** ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే సమయం ఆసన్నమైందని.... ఈ నెల 16న దాదాపు రూ. 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో నాయకులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని 7 మండలాల మండల కమిటీలకు, మండల సమన్వయ కమిటీలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన రూ. 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. కావున ఆయా మండలాల ముఖ్య నాయకులు మార్చి 7,8,9,10,11తేదీలలో మండల ముఖ్య నాయకులు మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించాలని తెలిపారు. ప్రతీ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలపైన, అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన విషయాలపైన చర్చించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో మరియు మండలంలో మంజూరు అయిన అభివృద్ధి పనులను కార్యకర్తలకు వివరంగా చెప్పాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. గ్రామంలో పాత, కొత్త అనే బేధం లేకుండా అందరిని సమన్వయం చేయాలని తెలిపారు. ప్రతీ గ్రామంలో 15మందికి తగ్గకుండా యువజన, మహిళా కాంగ్రెస్ కమిటీలను అలాగే 5మందికి తగ్గకుండా సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేయాలని ఈ కమిటీల ఏర్పాటులో అందరికీ అవకాశం కల్పించే విధంగా చూడాలని సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభకు 50వేల మందికి తగ్గకుండా జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఒక్కో బూత్ నుండి 150కి తగ్గకుండా జన సమీకరణ చేయాలని తెలిపారు. ఒక్కో బూత్ కు ఇద్దరు లేదా ముగ్గురు ఇంచార్జ్ లను నియమించాలని, జన సమీకరణ, వాహనాల ఏర్పాటు బాధ్యత ఇంచార్జ్ లదే అని స్పష్టం చేశారు. మళ్ళీ మార్చి 12,13తేదీలలో మండలాల వారీగా ఆయా మండల కేంద్రాలలో సమీక్షా సమావేశాలు ఉంటాయని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గ్రామాల పర్యటన వివరాలను నేడు (గురువారం) సాయంత్రం లోగ అందించాలని, ఆ షెడ్యూల్ ప్రకారమే ఆయా గ్రామాలకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. గ్రామాల నుండి కేవలం కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనే తీసుకురావాలని వెల్లడించారు. గ్రామం నుండి వచ్చే వారితో సమన్వయం చేసుకుంటూ సభలో ఇబ్బంది ఉండకుండా చూసుకోవాలని సూచించారు. అందరం కలిసి పార్టీ కోసం కష్టపడదామని, పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సీఎం రేవంత్ రెడ్డి కి బ్రహ్మరథం పట్టి ముఖ్యమంత్రి ని సంతోష పెట్టాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన 100 పడకల అస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, డిగ్రీ కాలేజ్, ఘనపూర్ నుండి నవాబ్ పేట కెనాల్ సిసి లైనింగ్, పంచాయతీ రాజ్ రోడ్లు, 3సబ్ స్టేషన్లు, డీఈ ఆఫీస్, బంజారా భవన్ తో పాటు జనవరి 26న 4 నాలుగు సంక్షేమ పథకాలను మండలానికి ఒక గ్రామంలో ప్రారంభించిన గ్రామాలకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం ని నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు కోరడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి పర్యటించలేదని అన్నారు. మొట్ట మొదటి సారిగా నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సభ ద్వారా ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ లబ్ది కోసం ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తు న్నారని అన్నారు. పని లేని వారితో పెట్టుకొని నా సమయాన్ని వృధా చేసుకొనని, నా ఎజెండా కేవలం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టుతో సాధ్యమైనంత వరకు సాగు నీరు అందిస్తున్నానని తెలిపారు. జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకురాగలిగాని, పసలేని మాటలు మాట్లాడే వారు ఒకసారి జీడికల్ వెళ్లి చూడాలని హితవు పలికారు. ప్రతీ ఒక్కరూ సహకరించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దాతల సహకారంతో పాఠశాలకు అర్.ఓ.ప్లాంట్ బహుకరణ

**గంగాధర, మార్చి 05(తెలుగు - వెలుగు):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో నేడు ప్రాథమిక పాఠశాల గర్శకుర్తి కాపువాడ మండలం గంగాధర,, విద్యార్థుల తాగునీటి అవసరాలకొరకు,,ఇరవై వేల విలువ చేసే,,అర్.ఓ.ప్లాంటు ను(గంటకు 25 లీటర్ల ఉత్పత్తి ) దాతలు,, గ్రామ వాస్తవ్యులు దాది హరీష్,, రేణికుంటరత్నాకర్,, కుంబోజి రాజశేఖర్,,కుంబొజి. అంజి,, కమటం అనిల్ గార్లచే బహుకరించనైనది...ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ కోట శ్యామ్ కుమార్,,అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ చైర్మన్ శ్రీమతి రుష్మిత,, సీఆర్.పి.. ఆంజనేయులు గ్రామస్తులు డాది హరీష్, చిందం ఆంజనేయులు,,మొదలగు వారు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు..



**రేగొండ ప్రతినిధి,మార్చి 05(తెలుగు - వెలుగు):** రేగొండ మండల కేంద్రానికి చెందిన గండి సదయ్య (58) అను గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి జారి పడటంతో తీవ్ర గాయాలు తగిలాయి. మండల కేంద్రానికి చెందిన గండి సదయ్య తన కుల వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం జగ్గయ్యపేట రోడ్డు దగ్గర తాటి చెట్టు ఎక్కి గెలగిస్తుండగా కాలుకు ఉన్న గుజి ,మోకు జారీ ఒక్కసారిగా ఊడి కార్మికుడు కిందికి జారి పడటంతో తలకు చేతులకు తీవ్ర గాయాలు తగిలాయి. గీత కార్మికుడు తాటి చెట్టు నుండి జారుతుండగా తోటి కార్మికులు చూసి పరిగెత్తి సదయ్యను 108 వాహనం ద్వారా పరకాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్లు గీతా కార్మికులకు తెలిపారు

## పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ని కోరిన ఈడిరావు



**నర్సంపేట మార్చి 05(తెలుగు - వెలుగు):** నర్సంపేట విజయ డైరీ అభివృద్ధి కి వ్యవసాయ రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు కోదండ రెడ్డి సభ్యులు కే.ఎన్.రెడ్డి సునీల్ భవాని ముందు విజయ డైరీ బయల రైతులు భాగస్వామ్యంలో నడవడం గురించి మూడంచల విధానం గురించి వివరించడం జరిగింది. మరియు పశుగణాభివృద్ధి సంస్థ రైతులకు సమస్త ముఖ్య ఉద్దేశాలను పాడి రైతులు లాభాల గురించి వివరించడం జరిగింది అని విజయ డైరీ జిల్లా అధ్యక్షులు ఇరుకు దేవేందర్ రావు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ బలరాం నాయక్

**నర్సంపేట మార్చి 05(తెలుగు - వెలుగు):** వరంగల్ జిల్లా డిసిసి అధికార ప్రతినిధి, నర్సంపేట నియోజక వర్గ కన్వీనర్ తక్కళ్ళపెల్లి సావిత్రి - రవీందర్ రావు దంపతుల కనిష్ట పుత్రిక సాయి రసజ్ఞ - అఖిల్ ల వివాహా వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. నర్సంపేట పట్టణంలోని తక్కళ్ళపెల్లి రవీందర్ రావు నివాసంలో బుధవారం నూతన వధూవరులను మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో తొలిమెట్టు

- యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్

**టేక్మాల్, మార్చి 05(తెలుగు - వెలుగు):** ఈ నెల 21 వ తేది నుండి జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని యువజన టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, కుసంగి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ లు అన్నారు. బుధవారం రోజు టేక్మాల్ మండల పరిధిలోని కుసంగి గ్రామంలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చైతన్య యూత్ ఆధ్వర్యంలో టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ సహకారంతో 10 వ తరగతి విద్యార్థినీ,విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు,స్కేల్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో లక్ష్యం పెట్టుకొని అందుకు అనుగుణంగా సాధన చేయాలని సూచించారు. 10 వ తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని పాఠశాల పంపిస్తున్నారని మీరు మంచి ఫలితాలు సాధించి మీ తల్లిదండ్రులతో పాటు మన గ్రామానికి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు గొప్ప పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. పదవ తరగతి పరీక్ష మన జీవితంలో తొలిమెట్టు లాంటిదని ఎవ్వరు కూడా నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధతో చదవాలన్నారు.విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్నామన్నారు.విద్యార్థులు నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ మొగల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామగల్ల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్,పాఠశాల చైర్మన్ సావిత్రమ్మ,ఉపాధ్యాయులు పాండురంగం, శకర్,మురళి,నాగేందర్,రమేష్ గౌడ్,సుభాష్, మల్లీశ్వరి,కల్యాణి,మల్లేశం,మొగులయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, చైతన్య యూత్,అంబేద్కర్ యూత్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, వెంకట్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మైనింగ్ అక్రమాలపై త్వరలోనే కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తాం

- శివ సాయి క్రషర్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- అక్రమంగా క్రషర్ మిల్లు నడిపించిన యజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి, మార్చి 05(తెలుగు - వెలుగు):** అనుమతులు లేకుండా అక్రమంగా క్రషర్ నడుపుతున్న శివ సాయి క్రషర్ యజమాని పై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.కురవి తహిసిల్దార్ ఉప్పల సునీల్ కుమార్ కు సిపిఐ మండల పార్టీ శివ సాయి క్రషర్ అక్రమాలపై వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అనుమతులు ఒకచోట నామ మాత్రం గా తీసుకొని, మరోచోట ఎక్కువ విస్తీర్ణంలో క్రషర్ నడుపుతూ, చుట్టుపక్కల ఉన్న పంట పొలాలను నష్టపరుస్తూ, జనవాసాలకు దగ్గరలో బాంబు బ్లాస్టింగ్ లు చేయడం మూలంగా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తక్షణమే పరిమిత అనుమతిని కూడా రద్దుచేసి, అక్రమంగా క్రషర్ నడిపించిన యజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారుమైనింగ్ అధికారులు తక్షణమే స్పందించాలని మైనింగ్ అక్రమాలపై త్వరలోనే కలెక్టర్ కి వినతిపత్రం అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య ,బొల్లం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన మహిళకు జైలు శిక్ష

- ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి




**నర్సంపేట మార్చి 05(తెలుగు - వెలుగు):** నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల ఖానాపూర్ మండలంలోని నాజీ తండా కు చెందిన అజ్మీర విజయ భర్త బాలు అనే మహిళ గతంలో నాటుసారా తో పట్టుబడగా అధికారులు ఖానాపూర్ మండల తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగింది. కానీ ఆ బైండోవర్ నిబంధనలను అతిక్రమించి తిరిగి నాటుసారా తో పట్టుబడగా కేసును నమోదు చేసి అధికారులు ఆమెను ఖానాపూర్ ఇన్చార్జ్ తాసిల్దార్ రాజేష్ ఎదుట హాజరుపరచగా బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను ముద్దాయికి జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా ఎక్సైజ్ ఎస్సై శార్వాణి, ముద్దాయి అజ్మీర విజయను నర్సంపేట జైలుకి తరలించడం జరిగింది అని నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# బిజెపి పునర్విభజన రాజకీయం !



దక్షిణాదిలో బిజెపి పెద్దగా పట్టు సాధించలేకపోతోంది. తమిళనాడు, కేరళలో అడుగు పెట్టడమే కష్టంగా ఉంది. గత దశాబ్దంగా ఎంతగా ప్రయత్నించినా ఒక్కసీటు సాధించడం కష్టంగా మారుతోంది. ఈ క్రమంలోలోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త ఆందోళనలకు దారితీస్తున్నది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరిగే బదులు తగ్గుతాయన్న ఆందోళన ఇప్పుడు దక్షిణాది నేతల్లో కలవరానికి గురి చేస్తోంది. 2011 జనాభా లెక్కలు తీసుకుంటే, అప్పటికీ ఇప్పటికీ దక్షిణాదిలో జనాభా తగ్గింది. ఈ లెక్కన సీట్లు పెరగాల్సింది పోయి తగ్గే ప్రమాదం ఉంది. ఇదే విషయమై ప్రధానంగా తమిళనాడు సిఎం స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పిల్లలను కనాలని నవదంపతులకు పిలుపునివ్వడం కూడా జరిగింది. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కలు జరిపించాలి. మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలు, హద్దులు సవరణలు చేయాల్సి వుంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా వున్నా తక్కువగా వున్నా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటుకు ఒకే విలువ వుండాలి. ఎమర్జన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింపచేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు. అప్పటికి దక్షిణాది రాష్ట్రల్లో 6 నుంచి 10 శాతం పెరుగుదల వుంటే ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, యు.పి, బీహార్ లలో 12 నుంచి 15 శాతం వుండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలనీ ఇరవయ్యేళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింపచేశారు. అందువల్ల సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం ఎంపిల సంఖ్యలో మార్పు రాలేదు. సరిహద్దుల మార్పు తప్ప ఆ యా రాష్ట్రాల వారీగా వున్న సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల పునర్వి భజన పక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. దీంతో ఇప్పటి వరు ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉంది. ఈ సమయంలో గందరగోళం చెలరేగుతోంది. ఉన్నసీట్లు తగ్గిస్తే తమకు పార్లమెంటులో పట్టు లేకుండా పోతోందన్న ఆందోళన మొదలయ్యింది. నిజానికి ఇదో కీలకమైన అంశం. విధాన నిర్ణయం కూడా. ఇలాంటి కీలకాంశాలపై పారదర్శకంగా సమగ్రంగా చర్చ జరగాలి. దక్షిణాది నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్న వేళ కేంద్రం మాత్ర స్పష్టమైన ప్రకటన చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా చూడడం కేంద్ర ప్రభుత్వ విద్యుక్త ధర్మం. ఎలాగూ దక్షిణాదితో వచ్చే లాభం లేదు కనుక సీట్లు తగ్గిస్తేనే మంచిదన్న కుత్సిత ఆలోచన ఏదైనా ఉందా అన్న అనుమానాలు కూడా వస్తున్నాయి. అధ్యక్ష తరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి బిజెపి యత్నిస్తోందని అనేక ఆరోపణలు సైతం ఉన్నాయి. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్ధంగా పద్ధతి ప్రకారమే జరగడానికి చర్యలు అవసరం. నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమై పోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదనీ స్టాలిన్ విమర్శ చేస్తున్నారు. అయితే హోం మంత్రి అమిత్ షా ఎవరి సీట్లూ తగ్గబోవని ప్రకటించారు. అసలు పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి గట్టిగా కోరుతున్నారు. దక్షిణాదిపై బిజెపి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది, ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే వుంటాయా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానిం చారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సిద్ధం అవుతున్న వేళ ఈ ఆందోళనపై స్పష్టత రావాల్సి ఉంది. 1976 తర్వాత కాలంలో దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఎ.పి, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ప్రగతిని సాధించాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికే 2.0గా వుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరింద ని అంచనా వేశారు. అమిత్ షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ పక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా వున్న దక్షిణాదిన సీట్లు తగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా వున్న యు.పి, బీహార్ వంటి వాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడాలుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా వున్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా వున్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23 లక్షల మందికి ఒక సీటు వుంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు వున్నట్టు లెక్క. అందులోనూ జనాభాను బట్టి దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. సాంకేతికంగానేగాక రాజకీయంగానూ ఈ మార్పులకు చాలా ప్రభావం వుంటుంది. బిజెపి ఎన్నిఎత్తులు వేసినా దక్షిణాదిన స్వంతంగా అధికారంలోకి వచ్చేంతగా బలం పెంచుకోవడంలో సఫలం కాలేకపోయింది. కర్ణాటక మినహా ఇతర చోట్ల ప్రత్యక్ష, పరోక్ష మిత్రులపైనే ఆధారపడి వుంటున్నది. ఇలాంటి సమయంలో పునర్విభజన పేరిట ఉత్తరాదిన సీట్లు పెంచి దక్షిణాదిన తగ్గించేలా రాజకీయ ఎజెండాతో ముందుకు పోతుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

# తమిళనాడు హిందీ పేర్లు తొలగించండి

## - ఎక్స్ వేదికగా సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

**చెన్నై,మార్చి5:** కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యా విధానం అమలు విషయంలో నెలకొన్న వివాదం కొనసాగుతూనే ఉంది. త్రిభాషా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి కేంద్రంపై విరుచుకుపడ్డారు. తమిళనాడులోని అన్ని కేంద్ర కార్యాలయాల నుంచి హిందీని తొలగించాలన్నారు. తమిళంపై ప్రేమ ఉంటే.. చేతల్లో చూపించాలన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. 'ప్రధాని నరేంద్ర మోదీకి తమిళం అంటే అపారమైన ప్రేమ అని భాజపా చెబుతోంది. అదే నిజమైతే.. దాన్ని ఆయన చేతల్లో ఎందుకు చూపించడం లేదు..?. పార్లమెంటులో సెంగోల్‌ను ఏర్పాటుచేయడం కంటే.. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీని తొలగిస్తే బాగుంటుంది. హిందీకి బదులుగా తమిళాన్ని అధికార భాషగా చేసి.. మరిన్ని నిధులు కేటాయించండి. కేంద్ర బ్జడెట్‌లో తిరుక్కురల్‌ను ఉటంకిస్తే సరిపోదు. రాష్ట్రానికి ప్రత్యేక పథకాలు, సత్వర విపత్తు సహాయ నిధి, కొత్త రైల్వే ప్రాజెక్టులను అందించాలి. రైళ్లకు అంత్యోదయ, తేజస్, వందేభారత్ వంటి పేర్లు పెట్టడం ఆపండి. దానికి బదులు తమిళ పేర్లను పెట్టండి. తమిళ భాషపై ప్రేమను మాటల్లో కాకుండా.. చేతల్లో చూపించండి' అని స్టాలిన్ పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జరిగిన అఖిలపక్ష సమావేశంలో స్టాలిన్ మాట్లాడారు. 1971 జనాభాల లెక్కల ఆధారంగానే విభజన పక్రియ చేపట్టాలని ప్రధాని మోదీని స్టాలిన్ అభ్యర్థించారు. ప్రస్తుత జనాభా ప్రకారం.. పార్లమెంటులో తాము 12 సీట్లు కోల్పోయి.. 10 సీట్లు మాత్రమే వస్తాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఇది తమిళ రాజకీయాలపై ప్రత్యక్షంగా దాడి చేయడమేనన్నారు. ఈ చర్య రాష్ట్ర గొంతును నొక్కేస్తుందన్నారు. తాము విభజన కు వ్యతిరేకం కాదని.. కానీ, గత 50 ఏళ్లుగా సామాజిక, ఆర్థిక సంక్షేమ పథకాలను సమర్థవం తంగా అమలు చేసిన తమకు ఇది శిక్ష కాకూడదన్నారు. ఈ సందర్భంగా 2026 జనాభా లెక్కల ఆధారంగా విభజన పక్రియ చేపట్టరాదని అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది.



# వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధింపు

## • కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో ట్రంప్ ప్రకటన

**వాషింగ్టన్,మార్చి5:** వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. తాజాగా ట్రంప్ కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ప్రసంగించారు. దాదాపు గంట 40 నిమిషాల పాటు ట్రంప్ ప్రసంగించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ సెషన్‌లో ప్రసంగించడం ఇదే తొలిసారి. ఈ సెషన్‌లో భారత్, చైనా, కెనడా దేశాలపై సుంకాలు విధించనున్నట్లు స్పష్టం చేశారు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి అమలులోకి రానున్నట్లు ట్రంప్ ప్రకటించారు. కొన్ని దశాబ్దాలుగా అమెరికాపై కొన్ని దేశాలు అధిక సుంకాలు విధిస్తున్నాయి. యూరోపియన్ యూనియన్, చైనా బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు తమ నుంచి అధిక సుంకాలు వసూలు చేస్తున్నాయి. ఇది చాలా అన్యాయం అని ట్రంప్ చెప్పారు. భారత్ అమెరికాపై వంద శాతం కంటే ఎక్కువ సుంకాలు వసూలు చేస్తుంది. ఇక అమెరికా వసూలు చేసే దానికంటే చైనా రెండింతలు ఎక్కువగా సుంకాలు విధిస్తోంది. ఇప్పుడు తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తాము కూడా సుంకాలు విధించేందుకు సిద్ధమయ్యామని ట్రంప్ తెలిపారు. ఏ దేశాలు.. తమ ఉత్పత్తులపై ఎంత టారిఫ్‌లు విధిస్తాయో.. తాము కూడా అంతే సుంకాల్ని వసూలు చేస్తామని ట్రంప్ స్పష్టం చేశారు. తన దేశం ఎదుర్కొంటోన్న ద్రవ్యోల్బణ సమస్య గురించి ప్రస్తావిస్తూ.. జో బైడెన్ పాలనలోని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. చమురు, గ్యాస్ తవ్వకాల గురించి తన ఆలోచనలు వెల్లడించారు. ఏ దేశానికీ లేనివిధంగా మన కాళ్ల కింద ద్రవరూప బంగారం (చమురు, గ్యాస్‌ను ఉద్దేశించి) ఉందని, అది ద్రవ్యోల్బణ సమస్యను తీరుస్తుందని అన్నారు. 'ద్రవ్యోల్బణ సమస్యను పారదోలడం కోసం మేం చేసే పోరాటంలో భాగంగా ఇంధన వ్యయాన్ని వేగంగా తగ్గించడంపై దృష్టిపెట్టాం. బైడెన్ పాలనలో 100కు పైగా విద్యుత్ ఎ÷-లాంట్లు మూసివేశారు. వాటిలో చాలా ఎ÷-లాంట్లను మేం ఇప్పుడు తెరవబోతున్నాం. అందుకే నేను అధికారంలోకి రాగానే జాతీయ ఇంధన అత్యవసర పరిస్థితిని విధించాను. మన కాళ్ల కింద బంగారాన్ని తోడటం ద్వారా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు.



# జనాభా పెరుగుదలతో యూపి, బీహార్‌లకు లబ్ది

## • పార్లమెంట్ సీట్లు పెరిగితే బిజెపికే లాభం

**న్యూఢిల్లీ,మార్చి5:** పునర్విభజన జనాభా మేరకు జరిపితే ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెరిగి, దక్షిణిదిలో తగ్గుతాయి. ముఖ్యంగా జనాభాకు తగినట్టు సీట్లు పెంచాలంటే బీహార్, యు.పి వంటి చోట్ల సంఖ్య రెట్టింపవుతుంది. ఈ పెంపు అన్నది జనాభా పెరుగుదలకు కృషి చేసినందుకు బహుమానంగా భావించాల్సి ఉంటుంది. అయితే దక్షిణాదిలో సీట్లు తగ్గవని అమిత్ షా హామీ ఇస్తున్నా..నమ్మిక కుదరడం లేదు. ఎందుకంటే బిజెపి ఏది అనుకుంటే అది చేసి తీరుతుంది. ఒక లెక్క ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలకు 32 స్థానాలు పెరిగితే దక్షిణాదిన 24 తగ్గుతాయి. కేరళకు 20లో ఆరు నుంచి ఎనిమిది కోల్పోవలసి రావచ్చంటున్నారు. అదే ఉత్తరప్రదేశ్‌కు 80 నుంచి 91కి చేరతాయి. బీహార్‌కు పది పెరగ్గా ఎం.పి, రాజస్థాన్‌కు కూడా గణనీయమైన పెరుగుదల వుంటుంది. 1977లో సగటున ఒక్కో ఎం.పి 10.11 లక్షల ఓటర్లకు ప్రాతినిధ్యం వహించేవారు. సగటు ఓటర్ల సంఖ్య నియోజకవర్గానికి ఎంత వుండాలనేదానిపై నిషేధమేమీ లేదు. ఉదాహరణకు ఇప్పుడు కూడా అదే తరహాలో 10.11 లక్షల మందికి ఒకరి చొప్పున నిర్ణయించేట్టయితే ప్రస్తుత జనాభా ప్రకారం 1400 మంది లోక్‌సభ సభ్యులవుతారు. ఆ ప్రకారం యు.పి, బీహార్‌ల సభ్యుల సంఖ్య మూడంతలు పెరుగుతుంది. తమిళనాడు, కేరళ వంటివి రెండింతలే పెరుగుతాయి. అదే బీహార్, యు.పి లను తీసుకుంటే 2015లో కూడా వాటి జనాభా పెరుగుదల రేటు 4.0గా వుంది. మానవాభివృద్ధి సూచికల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు కొంత మెరుగ్గా వున్నాయి. హిందీ రాష్ట్రాలు ముఖ్యంగా పెద్దవైన ఉత్తర ప్రదేశ్, బీహార్‌ల జనాభా మాత్రం తగ్గకపోగా పెరుగుతూనే వచ్చింది. జనాభా నియంత్రణ చర్యలలో నిర్లక్ష్యం, మత సంబంధాలతో సహా అనేక రాజకీయ కారణాలు దీని వెనక వున్నాయనేది స్పష్టం. ఉన్న చట్టం ప్రకారం ఇప్పుడు నియోజక వర్గాల పునర్విభజన ఎజెండాలోకి రానుంది. అంటే ఇక్కడ ఒకటి పెరిగితే అక్కడ నాలుగు పెరుగుతాయి. ఏమైనా ఎంత జనాభా వుంటే ఒక లోక్‌సభ స్థానం, సాంకేతికంగా సమాన ప్రాతినిధ్య సూత్రమేమిటి అన్నదాన్ని బట్టి ఈ అంశాన్ని నిర్ధారించవలసి వుంటుంది.ఎ.పి, తెలంగాణ విభజన తర్వాత తమిళనాడుకే దక్షిణాదిన అత్యధికంగా 39 స్థానాలున్నాయి. దేశ వ్యాపితంగా చూస్తే అది అయిదో స్థానంలో వుంది. ఏకపక్షంగా పునర్విభజన జరిపితే 7,8 స్థానాలు తగ్గిపోతాయి. 11 వరకూ తగ్గొచ్చని మరో లెక్క కూడా వుంది. కొత్త పార్లమెంటులో 888 మంది సభ్యులకు చోటు కల్పించారు. కనుక పాత నిష్పత్తి ఫార్ములా చెల్లుబాటు కాదు. ఇదేగాక మరో సమస్య కూడా వుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించినప్పుడు వారికి రిజర్వు చేసిన మూడో వంతు స్థానాలను అదనంగా కలపాలని తీర్మానించారు. కనుక ఈ రెండు కోణాల్లోనూ సీట్ల సంఖ్య పెంచడమనేది కూడా కీలకాంశంగా వుంటుంది. దీనికి సహేతుకమైన పరిష్కారం కావాలంటే జనాభా దామాషాతో పాటు ఇతర ప్రోత్సాహక సూచికలు కూడా నిర్ణయించాలి. జనాభా ఎక్కువగా వుండటానికి చారిత్రిక కారణాలున్నాయి గనక ఆ ప్రాతిపదికన ఉత్తరాదికి తగ్గించడం సరికాదని ఆ పార్టీని బలపర్చేవారు వాదిస్తున్నారు. ఉత్తరాది నుంచి శ్రామికులు వచ్చి చౌకగా పనిచేయడం వల్లనే తమిళనాడు సంపద పెరిగిందని కూడా వారు వితండ వాదన చేస్తున్నారు. ఇప్పటికే స్వంత మెజార్టీ కోల్పోయిన బిజెపి రేపు మరింత తగ్గిపోకుండా ఉత్తరాది రాజకీయం నడుపుతున్నదా అని రాజకీయ పరిశీలకులు సందేహిస్తున్నారు. భారతదేశ సమైక్యత, సమతుల్యతను కాపాడుకోవడం రాష్ట్రాల హక్కులను సమాఖ్య రాజ్యాంగానుసారం కాపాడటం ఇందులో దాగి వున్నాయి. సీట్లు పైనే పెంచి దక్షిణాదికి గొర్రె తోకగా వుంచేట్టయితే అప్పుడు సమైక్యతా భావనకే విఘాతం కలుగుతుంది. విధాన నిర్ణయాలలోనూ సమతుల్యత దెబ్బ తింటుంది. ఇంకా మహిళల రిజర్వేషన్ కోసం సీట్ల పెంపు, లేదంటే జనాభా ప్రకారం పెంపు వంటి చర్యలు చేపడితే మరింత పకడ్బందీగా అడుగులు వేయవలసి వుంటుంది. దేశమంతటా ఒక ప్రధాన చర్చగా మారిన ఈ అంశంపై కేంద్రం విజ్ఞతతో నిర్ణయం తీసుకుని దేశ సమైక్యతను సమాఖ్య సూత్రాలనూ కాపాడవలసి వుంటుంది. లేకపోతే ఇది పెద్ద పోరాటంగా మారడం అనివార్యమే అవుతుంది.



# వన్డేలకు గుడ్ బై చెప్పిన స్టీవ్ స్మిత్

## - టీ20, టెస్టుల్లో కొనసాగనున్న స్మిత్

ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డేలకు గుడ్? బై చెబుతున్నట్లు బుధవారం ప్రకటన చేశాడు. వన్డే క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇదే సరైన సమయం అని స్మిత్ పేర్కొన్నాడు. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు స్మిత్ కెప్టెన్?గా వ్యవహరించాడు. ఈ టోర్నీలో జట్టును సెమీస్?కు చేర్చాడు. సెమీ ఫైనల్?లో భారత్??పై ఓటమి తర్వాత స్మిత్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కాగా, వన్డేలకు గుడ్ బై చెప్పిన స్మిత్, టీ20, టెస్టుల్లో కొనసాగనున్నాడు. 'జాతీయ జట్టు తరఫున ఆడటం ఎప్పుడూ గర్వకారణమే. వన్డేల్లో ప్రతి క్షణాన్ని ఆస్వాదించా. ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. రెండు వరల్డ్ కప్‌ల్లో సభ్యుడిగా ఉన్నా. ఇప్పుడు ఈ నిర్ణయంతో వన్డే ప్రపంచ కప్ 2027 కోసం జట్టును సన్నద్ధం చేసేందుకు ఆసీస్ మేనేజ్‌మెంట్‌కు అవకాశం వచ్చినట్లవుతుంది. ఇప్పటికీ టెస్టు క్రికెటే నాకు తొలి ప్రాధాన్యం. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకున్నాం. వెస్టిండీస్, ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లు ఉన్నాయి. టెస్టుల్లో మరికొంత కాలం ఆడగలనని భావిస్తున్నా' అని స్మిత్ వెల్లడించాడు.కాగా, 2010లో వన్డేల్లో అరంగేట్రం చేసిన స్మిత్ 15ఏళ్లు ఆసీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. తన కెరీర్?లో 170 వన్డే మ్యాచ్?లు ఆడిన స్మిత్ 43 సగటుతో 5800 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 34 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2015, 2023 వన్డే వరల్డ్?కప్ విన్నింగ్ టీమ్?లో స్మిత్ సభ్యుడు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ టాప్ 5లోకి విరాట్

## నాలుగో ర్యాంక్‌కు చేరుకున్న కోహ్లి

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్?లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సత్తా చాటాడు. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణిస్తున్న విరాట్ ఒక స్థానం మెరుగుపర్చుకొని, నాలుగో ర్యాంక్?కు చేరుకున్నాడు. విరాట్ ప్రస్తుతం 747 రేటింగ్స్?తో నాలుగో స్థానంలో ఉండగా, కెప్టెన్ రోహిత్ శర్మ రెండు ప్లేస్?లు పడిపోయి ఐదో ర్యాంక్?లో కొనసాగుతున్నాడు. యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ అగ్ర స్థానం పదిలంగా ఉంచుకున్నాడు. ఇక యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఒక స్థానం మెరుగుపర్చుకొని ఎనిమిదో ప్లేస్ దక్కించుకున్నాడు. అఫ్గానిస్థాన్ బ్యాటర్ ఇబ్రహీం జర్దాన్ ఏకంగా 13 స్థానాలు ఎగబాకి టాప్-10లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం ఇబ్రహీం 676 రేటింగ్స్?తో 10వ స్థానంలో కొనసాగుతున్నాడు.





# ఇండియన్ టాప్ కెప్టెన్‌గా రోహిత్ రికార్డు..

## చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ చేరికతో అరుదైన ఘనత

భారత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డులకెక్కాడు. టీమిండియాను నాలుగు రకాల ఐసీసీ టోర్నీ ఫైనల్ కు చేర్చిన ఏకైక కెప్టెన్ గా ఘనత వహించాడు. 2022 ఫిబ్రవరిలో సారథిగా పగ్గాలు చేపట్టిన రోహిత్.. ఈ మూడేళ్లలో అనితర సాధ్యమైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ముఖ్యంగా 2023 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ కు భారత్ ను చేర్చి, తొలి ఐసీసీ టోర్నీ ఫైనల్ ఘనతను సాధించాడు. అదే ఏడాది సొంతగడ్డపై జరిగిన 2023 వన్డే ప్రపంచకప్ లో అజేయంగా నిలిపి, ఫైనల్ కు చేర్చాడు. ఇక తర్వాత ఏడాది వెస్టిండీస్ లో జరిగిన టీ20 ప్రపంచకప్ లోనూ ఫైనల్లో స్థానం సంపాదించేలా పావులు కదిపాడు. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో ఆస్ట్రేలియాను నాలుగు వికెట్లతో ఓడించి, తన కెప్టెన్సీలో నాలుగో ఐసీసీ టైటిల్ పోరుకు భారత్ అర్హత సాధించేలా చేశాడు. అయితే ఇందులో టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్లో 209 పరుగులతో, వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆరు వికెట్లతో ఆసీస్ చేతిలో భారత్ ఓడిపోయింది. అయితే టీ20 ప్రపంచప్ ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి 2007 తర్వాత టీమిండియా రెండోసారి టైటిల్ లిఫ్ట్ చేసేలా తన నాయకత్వ ప్రతిభ చాటాడు. గతంలో మూడు ఐసీసీ టోర్నీ ఫైనల్స్ కు చేర్చిన రికార్డు ఎంఎస్ ధోనీ పేరిట ఉండేది. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లలో భారత్ ను ఫైనల్ కు చేర్చాడు. అయితే అన్ని టోర్నీలలో భారత్ విజేతగా నిలిచింది. గతేడాదే ఈ ఫైనల్ చేరిక ఘనతను రోహిత్ సమం చేయగా, తాజాగా ఆ రికార్డును బద్దలు కొట్టి టీమిండియా తరపున మేటీ కెప్టెన్ గా ఎదిగాడు. ఇక ఆదివారం ఫైనల్ మ్యాచ్ ను దుబాయ్ వేదికగా భారత్ ఆడుతుంది. బుధవారం సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండో సెమీస్ లాహోర్ లో జరుగుతుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్లో టీమిండియాతో తలపడుతుంది. మంగళవారం జరిగిన సెమీస్ మ్యాచ్ లో భారత్ కొన్ని ఘనతలు సాధించింది. తనకు కొరకరాని కొయ్యలా మారిన ఆసీస్ ను దాదాపు 14 ఏళ్ల తర్వాత నాకౌట్ లో మట్టి కరిపించింది. సొంత గడ్డపై 2011లో జరిగిన వన్డే ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్లో ఆసీస్ ను ఓడించింది. అప్పుడు 261 పరుగుల టార్గెట్ ను ఛేదించి, కంగారూలను ఇంటిముఖం పట్టించింది. ఆ మ్యాచ్ లో పూర్తి చేసిన 261 పరుగుల టార్గెటే ఆసీస్ పై భారత్ కు అత్యధిక ఛేదన కావడం విశేషం. తాజాగా దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో 265 పరగుల టార్గెట్ ను ఛేదించి, నాకౌట్ లో ఆసీస్ పై తన రికార్డును మెరుగు పర్చుకుంది. ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 264 పరగులకు ఆలౌటవగా.. మరో 11 బంతులు మిగిలి ఉండగానే 267-6 తో భారత్ విజయం సాధించింది. ఛేజ్ మాస్టర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (84) కీలక ఇన్నింగ్స్ తో ఛేజింగ్ లో తన ప్రతిభను మరోసారి చాటాడు.





## ఐపీఎల్ 2025కు సిద్ధమవుతోన్న

# ఉప్పల్ స్టేడియం

- స్టేడియాన్ని ఆధునీకరిస్తోన్న హెచ్‌సీఏ
- మారుస్తున్న స్టేడియం రూపురేఖలు

ఐపీఎల్ 2025 టోర్నమెంట్‌కు తెలుగు రాష్ట్రాల్లో అతి కీలకమైన ఉప్పల్ స్టేడియం సిద్ధమవుతోంది. అరకొర సౌకర్యాలు.. ప్రేక్షకులకు తగినన్ని ఏర్పాట్లలో విఫలమై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న ఉప్పల్ స్టేడియాన్ని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఆధునీకరిస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లకు స్టేడియం రూపురేఖలు మారుస్తున్నారు. ఐపీఎల్ టోర్నీకి చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. టాటా ఐపీఎల్-18 వ సీజన్‌కు ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్) యాజమాన్యంతో పాటు హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఐపీఎల్ ఏర్పాట్లపై మంగళ వారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐపీఎల్ పాలకమండలి నిబంధనల ప్రకారం అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని అధ్యక్షుడు జగన్ మోహన్ రావు ఆదేశించారు . గతేడాది కార్పొరేట్ బాక్సుల్లోని ఏసీలు, వాష్‌రూమ్స్ వల్ల కొన్ని చోట్ల తలెత్తిన సమస్యలు ఈసారి పునరావృతం కావద్దని స్పష్టం చేశారు.'ఐపీఎల్ మ్యాచ్‌ల టికెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా జరగాలి. స్టేడియంలో విక్రయించే ఆహార పదార్థాలు నాణ్యత బాగుండాలి. అధిక రేట్లకు విక్రయించరాదు' అని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు తెలిపారు. మార్చ్ 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్‌పై అందరి దృష్టి పడింది. ఈసారి ట్రోఫీ కోస ఆరెంజ్ ఆర్మీ పూర్తిగా కసరత్తు అయ్యింది.



# శ్రేయస్ అయ్యర్ సూపర్ రనౌట్

## - అద్భుత ఫీల్డింగ్‌తో టీమిండియా విజయం

అన్ని విభాగాల్లో ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌కు దూసుకెళ్లింది. వరుసగా నాలుగు మ్యాచ్‌లకు నాలుగు గెలిచి ఓటమెరుగని జట్టుగా టైటిల్ ఫైట్‌కు సిద్ధమైంది. మంగళవారం దుబాయ్ వేదికగా జరిగిన సెమీఫైనల్లో టీమిండియా సమష్టిగా రాణించి 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో ఆసీస్ చేతిలో ఎదురైన పరాజయానికి టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. మరోసారి విరాట్ కోహ్లీ(98 బంతుల్లో 5 ఫోర్లతో 84) అసాధారణ బ్యాటింగ్‌తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. అయితే విరాట్ కోహ్లీ కంటే.. శ్రేయస్ అయ్యర్ అసాధారణ ఫీల్డింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడని నెటిజన్లు, క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ విజయంలో విరాట్ కోహ్లీ పాత్ర ఎంత ఉందో..? అయ్యర్‌ది కూడా అంతే ఉందని కామెంట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది. శ్రేయస్ అయ్యర్ సూపర్ రనౌట్‌తో ఆసీస్ 15-20 పరుగులు తక్కువగా చేసింది. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని దూకుడుగా ఆడుతున్న అలెక్స్ క్యారీ(57 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 61)ని శ్రేయస్ అయ్యర్ స్టన్నింగ్ త్రోతో రనౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. అతని త్రో ధాటికి బంతి నేరుగా వికెట్లను తాకింది. క్యారీ రనౌటవ్వకుండా ఉంటే.. భారీ షాట్లు ఆడేవాడు. అప్పుడు ఆసీస్ 280 ప్లస్ రన్స్ టార్గెట్ నమోదు చేసేది. ఆ లక్ష్యాన్ని చేధించడం టీమిండియాకు కష్టంగా మారేది. ఈ క్రమంలోనే బౌలర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చినా.. ఛేజింగ్‌లో విరాట్ కోహ్లీ చెలరేగినా.. ఆఖర్లో హార్దిక్ పాండ్యా మెరుపులు మెరిపించినా.. అయ్యర్ రనౌట్ చేయకుంటే టీమిండియా గెలిచేది కాదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. కోహ్లీతో కలిసి శ్రేయస్ అయ్యర్ కీలక భాగస్వామ్యాన్ని కూడా నెలకొల్పాడాని గుర్తు చేస్తున్నారు. అద్భుత ఫీల్డింగ్‌తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రేయస్ అయ్యర్‌కే బెస్ట్ ఫీల్డింగ్ అవార్డ్ దక్కింది. రవి శాస్త్రి చేతుల మీదుగా అయ్యర్ ఈ రికార్డ్‌ను స్వీకరించాడు.

# చరిత్ర సృష్టించిన కేన్ విలియమ్సన్

- 19 వేల పరుగులు పూర్తి చేసుకున్న కేన్
- పలు రికార్డులు నమోదు



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సెమీ ఫైనల్ లో దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ చరిత్ర సృష్టించాడు. ఈ పోరులో శతకం బాదడంతో పాటు న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో చేరాడు. 19 వేల పరుగులు పూర్తి చేసుకున్న న్యూజిలాండ్ తొలి బ్యాటర్ గా ఘనత సాధించాడు. ఈ మ్యాచ్ లో 27 పరుగుల వ్యక్తిగత స్కోర్ దగ్గర ఈ ఫీట్ నమోదు చేశాడు. విలియమ్సన్ ఈ 19 వేల పరుగుల ఫీట్ ను అంతర్జాతీయ క్రికెట్ లో 440 ఇన్నింగ్స్ లో నమోదు చేశాడు. తక్కువ ఇన్నింగ్స్ లో ఈ ఫీట్ నమోదు చేసిన నాలుగో ఫాస్టెస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. విరాట్ కోహ్లీ 399 ఇన్నింగ్స్ లో ఈ 19 వేల పరుగుల ఫీట్ ను నమోదు చేయగా.. సచిన్ తెందుల్కర్ (432), బ్రియాన్ లారా (433), జో రూట్ (444), రికీ పాంటింగ్ (444) ఇన్నింగ్స్ లో సాధించారు. అలానే తాజా సెంచరీతో అంతర్జాతీయ క్రికెట్ లో అత్యధిక శతకాలు బాదిన ఆటగాళ్ల జాబితాలోనూ స్థానం సంపాదించాడు కేన్ మామ. విరాట్ కోహ్లీ (82), జో రూట్ (53), రోహిత్ శర్మ (49), కేన్ విలియమ్సన్ (48), స్టీవ్ స్మిత్ (48) సెంచరీలు చేశారు. ఈ 19 వేల పరుగుల రికార్డ్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు (442) చేసిన న్యూజిలాండ్ బ్యాటర్ గానూ నిలిచాడు విలియమ్సన్. ఈ క్రమంలో స్టీఫెన్ ఫ్లెమింగ్ (441 పరుగులు) రికార్డును బ్రేక్ చేశాడు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం

# పైరసీ కోసం ఉద్యమం చేపట్టాలి : దిల్‌రాజ్



తెలుగు సినిమాలు విడుదల రోజే పైరసీ అవుతున్న సందర్భంగా వాటిని అరికట్టేందుకు ఒక ఉద్యమం రావాలని ప్రముఖ తెలుగు సినిమా నిర్మాత దిల్ రాజు అన్నారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'. విక్టరీ వెంకటేశ్, సూపర్ స్టార్ మహేశ్ బాబు, ప్రకాశ్ రాజ్ జయసుధ తదితరులు ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం 2013న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా వచ్చి 12 ఏండ్లు అవుతున్న సందర్భంగా రీ రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. మార్చి 07న ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తుండగా.. ఈ సందర్భంగా దిల్ రాజు ప్రెస్‌మీట్ నిర్వహించారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వచ్చి 12 ఏండ్లు అవుతున్న ఈ సినిమాను ఇంకా ఆదరిస్తున్నారు. రీరిలీజ్ ఓపెనింగ్స్ చూస్తుంటే ఆనందంగా ఉంది. హైదరాబాద్‌లో పది థియేటర్లు హౌస్‌ఫుల్స్ అయిపోయాయి. ఆంధ్రాలో కూడా మంచి ఓపెనింగ్స్ వస్తాయి. ఈ వసూళ్లు చూస్తుంటే మాలో కొత్త ఎనర్జీ వస్తుంది. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రంలో యాడ్ చేయడానికి ఎక్స్ ట్రా ఫుటేజ్ చాలా ఉంది. కానీ అలాంటి ప్రయోగాలు ఏమీ చేయట్లేదు. ఇంతకు ముందు ఉన్న సినిమాను అలాగే విడుదల చేస్తున్నాం. మంచి చిత్రాలు ఎన్నిసార్లు రిలీజ్ చేసినా చూసేందుకు ప్రేక్షకులు సిద్ధంగా ఉన్నారంటూ దిల్ రాజ్ తెలిపాడు. ఈ క్రమంలోనే తెలుగు సినిమాను భూతంలా పీడిస్తున్న పైరసీకి సంబంధించి స్పందించారు దిల్ రాజు. పైరసీని అరికట్టేందుకు ఒక ఉద్యమం రావాలని దిల్ రాజు అన్నారు. పైరసీని అరికట్టేందుకు మనం అందరం కలిసి ఒక ఉద్యమం లాంటిది తీసుకురావాలి. చాలామంది నిర్మాతలు తమ సినిమా విడుదల సమయంలో మాత్రమే ఈ సమస్య గురించి మాట్లాడతారు, కానీ ఆ తర్వాత అందరూ దాన్ని మర్చిపోతారు. అందుకే ఈ సమస్య ఎక్కడ వేసిన గొంగళిలా అక్కడే ఉంటోంది అంటూ చెప్పుకోచ్చాడు దిల్ రాజు. పైరసీ వల్ల సినిమా పరిశ్రమకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందని, కొత్త సినిమాలు విడుదలైన కొద్ది గంటల్లోనే అక్రమ వెబ్‌సైట్‌లలో అందుబాటులోకి వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉద్యమం విజయవంతం కావాలంటే, నిర్మాతలతో పాటు దర్శకులు, నటులు, డిస్ట్రిబ్యూటర్లు మరియు ప్రేక్షకులు కూడా సహకరించాలని దిల్ రాజు అభిప్రాయపడ్డారు.

# ప్రెస్‌మీట్ పెట్టి తప్పు చేశాం : బన్నీవాసు

టాలీవుడ్ నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు చేసిన ఒక పని వలన తండేల్ సినిమా కలెక్షన్స్‌కి దెబ్బపడింది. అవును ఈ విషయాన్ని బన్నీ వాసు తాజాగా వెల్లడించారు. అసలు విషయానికి వస్తే.. నటుడు నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా తెరకెక్కిన చిత్రం తండేల్ . ఈ సినిమాకు చందు మొండేటి దర్శకత్వం వహించగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మించాడు. ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా పైరసీ విషయంలో పెట్టిన ప్రెస్ మీట్ వలన మూవీ కలెక్షన్లపై బాగా ఎఫెక్ట్ పడిందని చెప్పుకోచ్చాడు బన్నీ వాసు. ఈ సినిమా వచ్చి రెండు రోజులు కూడా కాకముందే ఆన్‌లైన్‌లో దర్శనమిచ్చిన సంగతి తెలిసిందే. పలు పైరసీ వెబ్ సైట్‌లలో ఈ సినిమా హెచ్‌డీ వెర్షన్‌లో




అందుబాటులోకి వచ్చింది. దీంతో చిత్రబృందం వెంటనే ప్రెస్ మీట్ పెట్టి 'తండేల్' సినిమాను పైరసీ చేస్తున్న వెబ్‌సైట్స్, వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే మా హెచ్చరిక. అందరిపై కేసులు పెడుతున్నాం. మీరు జైలుకి వెళ్లే అవకాశం ఉందంటూ హెచ్చరించింది. అయితే ఇలా ప్రెస్ మీట్ పెట్టడం వలనే ఎక్కువ నష్టపోయాం అంటూ చెప్పుకోచ్చాడు బన్నీ వాసు. బన్నీ వాసు మాట్లాడుతూ.. '''తండేల్' వెర్షన్‌లో అందుబాటులోకి వచ్చిందని తెలియడంతో సైబర్ నేరగాళ్లకు వార్నింగ్ ఇవ్వాలని ప్రెస్ మీట్ పెట్టాం. కానీ ఆ ప్రెస్ మీట్ పెట్టడం వలన మాకే నష్టం జరిగింది. ఈ ప్రెస్ మీట్ పెట్టకముందు వరకు తండేల్ ప్రింట్ లీక్ అయ్యిందని ఎవరికి తెలియదు. మేము ప్రెస్ మీట్ పెట్టిన తర్వాతే ఇంకా ఎక్కువగా ప్రచారం జరిగి తండేల్‌ని పైరసీ వెర్షన్‌ను ఎక్కువమంది చూశారు. ప్రెస్ మీట్ పెట్టినందుకు ఇప్పటికి బాధపడుతున్నాము అంటూ" బన్నీ వాసు చెప్పుకోచ్చాడు.

# కమల్, అజిత్‌ను ఫాలో అవుతున్న నయన్

ఒకప్పుడు నటీనటులకు తమకు పెద్దవారు ఇచ్చే బిరుదులను ఆదరంగా స్వీకరించి, గొప్పగా చెప్పుకునే వారు. ఆ తర్వాత అభిమానులు ప్రేమతో ఇచ్చే బిరుదులనూ స్వీకరించడం మొదలు పెట్టారు. కొందరైతే దర్శక నిర్మాతలకు సూచన చేసి మరీ బిరుదులను పొందిన వారూ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం సినిమా రంగంలో సేవ చేసిన వారికి గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాలను ప్రకటిస్తూ ఉంటుంది. అయితే అది బిరుదు కాదనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. సినిమా టైటిల్స్ కార్డుల్లో పేరు ముందు పద్మశ్రీ అనే పదాన్ని బిరుదులా ఉపయోగించడం నిషిద్ధం. కావాలనుకుంటే సదరు వ్యక్తి 'పద్మశ్రీ పురస్కార గ్రహీత' అని పేరు ముందు వేసుకోవచ్చు. అయితే... ప్రభుత్వం ఇచ్చే పద్మ పురస్కారాల కంటే... స్టార్ హీరోలకు, హీరోయిన్లకు, దర్శకులకు అభిమానులు, సినిమా ఇండస్ట్రీ వాళ్ళు ఇచ్చే బిరుదులంటే భలే ఇష్టం. ఎలాంటి సంకోచం లేకుండా ఆ బిరుదులను సినిమా టైటిల్స్ కార్డుల్లోనూ, మీడియాకు ఇచ్చే ప్రెస్ నోట్స్ లోనూ వాడేసుకుంటారు. ఇటీవల ఇలాంటి బిరుదల పట్ల, అభిమానులు తమ పేర్ల ముందు చేర్చుతున్న విశేషణాల పట్ల కొందరు నటీనటులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. తమను పేరుతో సంభోదిస్తే చాలని, ప్రత్యేకమైన బిరుదలను పెట్టవద్దని బహిరంగంగా అభిమానులను వేడుకుంటున్నారు. ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత కమల్ హాసన్‌ను కొంతకాలంగా ఉళగనాయకన్ అనే పేరుతో సంభోదిస్తున్నారు. అయితే... తనకు అలాంటి బిరుదులు తగిలించుకోవడం ఇష్టం లేదని కమల్ హాసన్ ఇటీవల స్పష్టం చేశారు. అలానే తమిళ స్టార్ హీరో అజిత్‌ను ఫ్యాన్స్ ప్రేమతో 'తల' అని పిలుస్తుంటారు. అజిత్ కూడా ఇటీవల అభిమానులకు ఓ ఓపెన్ లెటర్ రాసి... అతను అజిత్ అని పిలిస్తే చాలని అన్నారు. ఇప్పుడు అదే బాటలో లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా నడుస్తోంది. గత కొంతకాలంగా సౌతిండియన్ సూపర్ స్టార్ అనే పేరును నయన్ కు విశేషణంగా తగిలించారు. ఆమె ఇటీవల ఉత్తరాదిలోకీ అడుగుపెట్టి, అక్కడా 'జవాన్' సినిమాతో తన సత్తాను చాటింది. దాంతో ఉత్తరాది వారు సైతం నయన్ ను 'లేడీ సూపర్ స్టార్' అనడం మొదలైంది. అయితే... తన పేరు ముందు ఇలాంటివేవీ ఇక మీద పెట్టవద్దని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. నయన్ అనే పేరే తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందని, అందువల్ల అదే పేరుతో తనను సంభోదించమని ఆమె కోరింది. 'రేపు ఎలా ఉంటుందో మనకు తెలియదు. కానీ అభిమానుల ప్రేమ నాకు ఎప్పుడూ ఉంటుందని భావిస్తున్నాను. వారికి వినోదం పంచడానికి నేను ఎల్లప్పుడూ కష్టపడుతూనే ఉంటాను. సినిమా అనేది మనందరినీ కలిపింది. దానిని అందరం కలిసి ఆస్వాదిద్దాం' అని నయన్ ఆ లేఖలో పేర్కొంది. ఇక సినిమాల విషయానికి వస్తే నయన తార 'ముక్కుత్తి అమ్మన్ -2, రక్కాయి, మన్ననట్టి సిన్స్ 1960, టెస్ట్' తదితర ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉంది.





# అందంతో కట్టిపడేస్తున్న రెబామోనికా

రెబా మోనికా జాన్ ఒక భారతీయ నటి, మోడల్, ఆమె తమిళ, మలయాళ చిత్రాలలో ప్రముఖంగా పని చేస్తుంది మరియు కొన్ని తెలుగు మరియు కన్నడ చిత్రాలలో పని చేసింది. తాజా సోషల్ మీడియా ఈ కోమలి షేర్ చేసిన తెగ వైరల్ అవుతున్నాయి. మీరు కూడా వీటిపై ఓ లుక్ వెయ్యండి. 4 ఫిబ్రవరి 1994న కర్ణాటక రాజధాని బెంగుళూరులో ఓ మలయాళీ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ రెబ మోనికా జాన్. ఈ ముద్దుగుమ్మ తండ్రి పేరు జాన్, ఈమె తల్లి పేరు మినీ జాన్. ఈ బ్యూటీ కుటుంబం క్రైస్తవ మతానికి చెందినవారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో సేక్రెడ్ హార్ట్ గర్ల్స్ హై స్కూల్ లో పాఠశాల విద్యను పూర్తి చేసింది ఈ భామ. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందింది ఈ అందాల తార రెబ. 2022లో క్రైస్తవ సంప్రదాయంలో కుటుంబీకులు, బంధుమిత్రుల మధ్య జోమోన్ జోసెఫ్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ఈ వయ్యారి సినిమాలకు ముందు కొన్ని ప్రకటనలలో కనిపించింది. అందులో ధాత్రి హెయిర్ ఆయిల్ ప్రకటన చాల ప్రముఖమైనది. 2016లో జాకోబింటే స్వర్గరాజ్యం అనే మలయాళీ ఫ్యామిలీ డ్రామాతో సినీరంగ ప్రవేశం చేసింది. తర్వాత మలయాళీ, తమిళ చిత్రాల్లో కనిపించింది. 2023లో శ్రీవిష్ణుకి జోడిగా కామెడీ డ్రామా చిత్రం సామజవరగమన చిత్రంతో తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది రెబ జాన్. ఈ నెల 29న విడుదల కానున్న తెలుగు కామెడీ ఎంటర్టైనర్ మ్యాడ్ స్క్వేర్ సినెమా ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించనున్న ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికి విడుదలైన ఈ పాట లిరికల్ వీడియోకి ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది.

# కల్యాణ్‌రామ్ సినిమాలో కీలక పాత్రలో విజయశాంతి

నందమూరి కల్యాణ్ రామ్ హీరోగా ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. విజయశాంతి కీలక పాత్రలో కనిపిస్తారు. సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అర్జున్ రాంపాల్ విలన్ రోల్ పోషిస్తున్నారు. ఈ సినిమాకు 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఇందులో విజయశాంతి పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారని సమాచారం. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత ఆమె మహేశ్ నటించిన సరిలేరు నీకెవ్వరూ' సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చారు. తదుపరి కల్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో కీలక పాత్ర చేయడానికి అంగీకరించారు. ముప్పా వెంకయ్య చౌదరి, సునీల్ బలుసు, అశోక్ వర్ధన్, కల్యాణ్ రామ్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ స్వరాలు అందిస్తున్నారు.



# నాగార్జున్‌తో ఊరమాస్ సాంగ్ చేసిన పూజా హెగ్డె

ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత డల్ అయింది. వరుస పరాజయాలతో ఆమెకి అవకాశాలే కరువయ్యాయి. స్టార్ హీరోలతో కలిసి పని చేసిన పూజా హెగ్డే ఇప్పుడు చిన్న హీరోలతో కూడా పని చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. అయితే పూజా హెగ్డేకి ఇప్పుడు తెలుగులో పెద్దగా అవకాశాలు లేవు. తమిళంలో మాత్రం రెండు సినిమాలు చేస్తుంది. అవి రెండూ భారీ మూవీస్ కావడం విశేషం. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా రూపొందుతున్న కూలీలో స్పెషల్ సాంగ్ కూడా చేయబోతున్నట్టు టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలు పూజా హెగ్డేకి ఎంత వరకు ప్లస్ అవుతాయా అని అభిమానులు చర్చించుకుంటున్నారు. పూజా హెగ్డే తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్, నాగచైతన్య, అఖిల్, వరుణ్ తేజ్ వంటి హీరోలతో నటించింది. క్రేజ్ ఉన్న సమయంలో రెచ్చిపోయింది. రెమ్యునరేషన్ కూడా భారీగానే పెంచేసింది. వచ్చిన అవకాశాలని దేనిని వదులుకోలేదు. అయితే ఇందులో కొన్ని దెబ్బ కొట్టడంతో పూజా ఇప్పుడు రూట్ మార్చింది. కంటెంట్ ఉన్న సినిమాలు, బలమైన పాత్రలే చేయాలని అనుకుంటుందట. ఇప్పుడు కోలీవుడ్‌లో పూజా నటిస్తున్న విజయ్..జన నాయగన్, సూర్య..రెట్రో.. చిత్రాలు కూడా అలాంటివే అని తెలుస్తుంది. అయితే క్రేజ్ ఉన్న సమయంలోనే పూజా హెగ్డే రంగస్థలంలో జిగేల్ రాణి అనే స్పెషల్ సాంగ్‌కి చిందులేసింది. ఆ పాట థియేటర్లని ఊపేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దాన్ని మించి..కూలీలో ఐటెమ్ సాంగ్ ఉంటుందట. అందులో కింగ్ నాగార్జునతో ఈ అమ్మడు ఆడిపాడనుందని అంటున్నారు. ఊరమాస్‌గా ఈ పాట ఉండనున్నట్టు తెలుస్తుండగా, ఇందులో నాగ్‌తో కలిసి పార్టీలో తెగ రచ్చ చేయనుందట. ఇందులో పూజా లుక్ కూడా అదిరిపోయేలా ఉంటుందని అంటున్నారు. కాగా, రజనీకాంత్ కూలీలో నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నెగటివ్ షేడ్ ఉన్న రోల్ అని సమాచారం. ఇదిలా ఉంటే ఇప్పటికే నాగ్ తనయులు నాగచైతన్యతో ఒక లైలా కోసం, అఖిల్‌తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ చిత్రాల్లో నటించిన పూజా హెగ్డే ఇప్పుడు నాగార్జునతో చిందులేయడం హాట్ టాపిక్‌గా మారింది.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656